నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
నల్లగొండ
శనివారం నవంబర్ 23, 2024 www.navatelangana.com

సీపీఐ(ఎం) బహిరంగ సభను జయప్రదం చేయండి



నవతెలంగాణ- కట్టంగూర్

నవడిసెంబర్ 2న మిర్యాలగూడలో సీపీఐ(ఎం)జిల్లా మహాసభ సందర్భంగా జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి పెంజర్ల సైదులు పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలోని అమరవీరుల స్మారక భవనంలో జిల్లా మహాసభల కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. డిసెంబర్ 2,3,4 తేదీలలో పార్టీ 21వ జిల్లా మహాసభలు మిర్యాలగూడ నిర్వహిస్తున్నారని మహాసభలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు జాల రమేష్,కట్ట భక్కయ్య,ఉట్కూరి యాదయ్య, గుడుగుంట్ల రామకృష్ణ, చిలుకూరు సైదులు,వేముల బాలకృష్ణ, చిలుకల కృష్ణయ్య ఉన్నారు.

అమరుల ఆశయాలు చిరస్మరణీయం

నవతెలంగాణ- కేతెపల్లి



అమరుల ఆశయాలు చరస్మరణీయమని సీపీఐ(ఎం)జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు అన్నారు. మండలంలోని కొర్లపాడు గ్రామానికి చెందిన మాజీ సర్పంచి కామ్రేడ్ బొల్లేపల్లి కొండయ్య శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు, మండల కార్యదర్శి చింతపల్లి లూర్ద మారయ్య , మాజీ మండల కార్యదర్శి లకపాక రాజు. మండల కమిటీ సభ్యులు కోట లింగయ్య . మండల కమిటీ సభ్యులు వంగూరు వెంకన్న. పెరికే మల్లయ్య స్థానిక మాజీ ఎంపీటీసీ సర్పంచులు ఎడ్ల సంధ్య ఎడ్ల పార్వతమ్మ అతని మృతదేహాన్ని సందర్శించి పై పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. పరామర్శించిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ గుత్తా మంజుల మాధవరెడ్డి ఉన్నారు.

చివరికి మిగిలింది అప్పులే..



- రైతులు నష్టాల బాట.. మిల్లర్లకు లాభాల పంట
- పాలకుల నిర్లక్ష్యంతో మిల్లర్లకు కలిసొచ్చిన బోనస్
- తేమ పేరుతో కొనుగోలు కేంద్రాల్లో జాప్యం
- నేరుగా మిల్లుకు తరలిస్తున్న రైతులు
- తక్కువ ధరకు కొంటున్న మిల్లర్లు

నవతెలంగాణ- వేములపల్లి

గత సంవత్సరం కాలం కలిసిరాక.. వర్షాలు లేకపోవడంతో భూగర్భ జలమట్టం పడిపోవటంతో పంట సరిగా చేతికి రాక రైతులు నష్టాలపాలయ్యారు. ప్రస్తుత ఖరీఫ్‌లో ఎన్నో ఆశలతో సాగుచేసిన పంటకు ధర లేక.. గిట్టుబాటుగాక రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు. అంతర్జాతీయ మార్కెట్లో మంచి డిమాండ్ ఉన్న సన్నధాన్యాన్ని పండిస్తే.. దొడ్డు ధాన్యం కన్నా తక్కువ ధరకే అమ్ముకునే పరిస్థితి నెలకొంది. సన్నధాన్యానికి ప్రభుత్వం ప్రకటించిన బోనస్ మిల్లర్లకు వరమైంది. గతంలో సన్నధాన్యానికి క్వింటాకు రూ.3వేల వరకు ధర ఉండగా.. ప్రస్తుత ఖరీఫ్‌లో 2000 నుంచి 2300 వరకు మాత్రమే ధర చెల్లించారు. దీంతో అన్నదాతలకు ఖర్చులకు పోగా అంతంత మాత్రమే మిగులుతోంది. కౌలు రైతులకు ఖర్చులు, కౌలు పోగా మిగిలింది గడ్డే. ఆ గడ్డి కూడా బురదమయంతో పనికిరాకుండా పోయింది. నల్లగొండ జిల్లా వేములపల్లి మండలంలో సుమారు 20వేల ఎకరాలకు పైగా వరి సాగు చేశారు. వ్యవసాయ అధికారులు ధ్రువీకరించిన విత్తనాలను, పెస్టిసైడ్స్‌ను, ఎరువులను ఉపయోగించారు. పంటకు నాణ్యత, తేమ సాగులు చెబుతూ మిల్లర్లు ధర పెట్టకపోవడంతో తీవ్రంగా నష్టపోయామని రైతులు వాపోతున్నారు. కనీసం రబీకైనా అధికారులు సరైన సలహాలు రైతులకు ఇవ్వాలని మార్కెట్లో ధర ఉండేలా చూడాలని కోరుతున్నారు.

మిగిలింది అప్పులే..

పండించిన ధాన్యానికి మంచి నాణ్యత, ధర ఉండాలని నారు దశ నుంచి కోత వరకు ప్రత్యేక దృష్టితో అధికారులు సూచించిన ధ్రువీకరించిన మందులను, ఎరువులను రైతులు వాడుతున్నారు.

ఖర్చులతో నిత్యం పొలంలో రోజువారీ కూలిగా పనిచేసుకుంటున్న రైతులకు మిగిలేది మానసిక వేదన, నష్టమేనని పలువురు వాపోతున్నారు. ఎకరం పొలంలో సాగు చేయగా వచ్చిన దిగుబడి 30 నుంచి 35 బస్తాలేనని, వాటిని అమ్మితే వచ్చిన సొమ్ము రూ.50వేల నుంచి 60 వేల వరకు ఉంటుందన్నారు.

వాటిలో కౌలు 23 వేల నుంచి 25000 పోగా ఏమంత మిగలడం లేదని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతు ధాన్యాన్ని మిల్లర్లు క్వింటాకు రూ.2300కు కొనుగోలు చేసి రూ.5వేల నుంచి 6000 పైగా సొమ్ము చేసుకుంటున్నారు. రైతులకు మాత్రం గిట్టుబాటు కల్పించడంలో ప్రభుత్వం విఫలం అవుతోంది. అధికారులు, పాలకులు, వ్యాపారులు రైతు కష్టాలకు తగ్గ ఫలితం ఇవ్వాలని, రైతు మనుగడ కాపాడాలని కోరుతున్నారు.

> పాలకుల,
> అధికారుల క్షేత్రస్థాయి అధ్యయనాల లోపం..
> సాధ్యాసాధ్యాలు పరిశీలించకుండా తీసుకునే నిర్ణయాలతో ప్రతిసారీ అన్నదాతే మోసపోతున్నాడు.. రోజువారి కూలీలకు మొదలుకొని కోట్లల్లో అంతర్జాతీయ వ్యాపారం చేసే మిల్లర్ల వరకు రైతే మూలాధారం.. అలాంటి అన్నదాత అష్టకష్టాలకు ఓర్చి పండించిన పంటను అమ్మగా వచ్చిన సొమ్ము ఖర్చులకు పోగా శ్రమ ఫలితం కూడా మిగలడం లేదు. కాలం కరుణించకున్నా, కన్నేరజేసినా నష్టపోతోంది రైతే. ఈసారి కూడా అదే జరుగుతోంది.. సన్నధాన్యం బోనస్‌తో రైతులకేమోగానీ మిల్లర్లకు బాగా కలిసొచ్చింది. కొనుగోలు కేంద్రాల్లో తేమ, నాణ్యత సాకుతో రోజుల తరబడి కాంటాలు వేయకపోవడంతో ఎక్కువ మంది నేరుగా మిల్లర్లకు అమ్ముకుంటున్నారు. అదే అదనుగా భావించి మిల్లర్లు అందినకాడికి దండుకుంటున్నారు. వారు చెప్పిందే రేటు అన్నట్టు కొనుగోలు చేస్తున్నారు. చేసేదేమీ లేక.. వెనక్కి వెళ్లలేక రైతులు వచ్చినకాడికి అమ్ముకుని ఇంటిదారి పడుతున్నారు.

ప్రస్తుత ఖరీఫ్‌లో ఎకరం పెట్టుబడి వివరాలు ఇలా ఉన్నాయి...

1.నారుమడి తయారీ రూ.500	
2.విత్తనాలు రూ.1150	
3.నారుమడి (స్ప్రే) రూ.500	
4.దమ్ము, కరిగట్టు రూ. 8000	
5.వరాలు తీయడానికి రూ. 1000	
6.నాటుకూలి రూ.5500	
6.ఆటో కిరాయి రూ.500	
7.కలుపు మందు రూ.200(నాట్లో)	
8.కాంప్లెక్స్ ఎరువు రూ.1150 రెండు సార్లు కలిపి 2300	
9.కలుపుమందు (స్ప్రే) రూ.1850	
10.యూరియా 2బ్యాగ్స్ రూ.600	
11.లేబర్ చార్జి రూ.300	
12.పురుగుమందులు రూ.10000	
13. ట్రాక్టర్‌తో మందు (స్ప్రే) రూ.2000	
14.విద్యుత్ మోటర్ మరమ్మతు రూ.500	
15.కోతమిషన్ 2 గంటలు రూ.6000	
16.ధాన్యం ట్రాక్టర్ కిరాయి రూ.3000	
17. మిల్లులో దిగుమతి ఖర్చు రూ.1000	
18. రైతు బిల్లు చెల్లింపుపై(సి సి) కమీషన్ రూ.700	
మొత్తం ఖర్చు	**రూ.45,600**

చివరికి అప్పులే మిగిలినవి : జగన్ రావులపెంట, వేములపల్లి



వానాకాలం వరి పంట వర్షాల వల్ల నష్ట పోయాం. పండిన ధాన్యం మిల్లులకు తరలిస్తే ధర లేదు. కొనుగోలు కేంద్రాల్లో కొనకపోవడంతో మిల్లులకు తరలించాం. ధర లేదు, బోనస్ లేదు. 5 ఎకరాలు సాగు చేస్తే అప్పే మిగిలింది.

రైతులందరికీ బోనస్ అందివ్వాలి
పాదూరి శశిధర్ రెడ్డి, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి, వేములపల్లి



ఖరీఫ్‌లో సన్నధాన్యం సాగు చేసిన రైతులందరికీ 500 రూపాయల బోనస్ అందివ్వాలి. రైతుల పండించిన సన్నధాన్యం రకం కొనుగోలు కేంద్రాల్లో తీసుకోవడం లేదు. మిల్లుల్లో ధాన్యం అమ్ముకున్న రైతులకు కూడా బోనస్ అందివ్వాలి. మిల్లర్లు సన్నధాన్యానికి క్వింటాకి రూ.3200 చెల్లించాల్సిందే.



వరి సేద్యంలో ...
దేశంలో తెలంగాణ నెంబర్ వన్

- గత ప్రభుత్వం రూ.50 వేల కోట్ల బాకీ పడింది
- ప్రజలు కోరుకున్న మార్పు స్పష్టంగా కనిపిస్తుంది
- నల్గొండ జిల్లా ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

దేశంలో అత్యధికంగా వరి సేద్యంలో చేసిన రాష్ట్రాలలో తెలంగాణ రాష్ట్రం అగ్ర భాగాన నిలిచిందని .రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి ,నల్గొండ జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఉదయాదిత్య భవన్లో నిర్వహించిన జిల్లా అభివృద్ధి సమన్వయ , పర్యవేక్షణ కమిటీ సమావేశానికి రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కలిసి ఆయన హాజరయ్యారు. నల్గొండ పార్లమెంటు సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో నూతన ప్రభుత్వ హాయంలో ప్రజలు కోరుకున్న మార్పు స్పష్టంగా కనబడుతున్నదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు అన్ని శాఖల సమన్వయంతో ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలిపారు. ధాన్యం సేకరణలో గతంలో అస్తవ్యస్త విధానాల వల్ల 50 వేల కోట్ల రూపాయల బాకీ పడగా, ఇప్పుడు తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వానాకాలం ధాన్యం సేకరణలో ఎంతో పురోగతి ఉందని అన్నారు . గ్రామీణ ప్రాంతాలలో సమస్యలు తీర్చేందుకు సమస్యలను జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ దృష్టికి తీసుకువస్తే సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు . రాష్ట్రంలో ఈ సంవత్సరం 40 లక్షల ఎకరాలలో సన్నధాన్యాన్ని పండించడం జరిగిందని, ధాన్యంతో పాటు, సమగ్ర కుటుంబ సర్వే తదితర అంశాలలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రభాగాన నిలిచిందన్నార

గ్రామీణ ప్రాంతాలభివృద్ధి కోసం చర్యలు చేపట్టాలి
రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

అధికారులు ఎప్పటికప్పుడు కేంద్ర ప్రభుత్వ పథకాలపై తమకు అభిప్రాయాన్ని తెలియజేస్తే కేంద్ర ప్రభుత్వం ద్వారా నిధులను తీసుకుని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ సమావేశాలను క్రమం తప్పకుండా నిర్వహించి సమస్యల పై మాట్లాడి వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ దేశవ్యాప్తంగా 780 జిల్లాలలో కమిటీలను ఏర్పాటు చేసుకొని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తున్నదని తెలిపారు

కేంద్రం నిధులను వినియోగించుకుంటాం.
ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి

సమావేశానికి అధ్యక్షత వహించిన నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ద్వారా వచ్చే నిధులను సరైన విధంగావినియోగించుకునేందుకు జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ సమావేశం ద్వారా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా అభివృద్ధి సమన్వయ కమిటీ ద్వారా సాధ్యమైనన్ని కేంద్ర నిధులను జిల్లాకు తీసుకువచ్చి జిల్లా అభివృద్ధి కోసం తమ వంతు కృషి చేస్తామని ఆయన తెలిపారు.కేంద్ర ప్రభుత్వం ద్వారా సుమారు 92 ప్రభుత్వ పథకాలు ఉన్నప్పటికీ వాటి ద్వారా జిల్లా ప్రజలు 41 పథకాలను మాత్రమే లబ్ధి పొందుతున్నారని, ఈ కమిటీ ద్వారా పూర్తిస్థాయిలో నిధుల వినియోగానికి కృషి చేసేందుకు జిల్లాలోని మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యుల ద్వారా కృషి చేస్తామని, ఎప్పటికప్పుడు సమస్యలను పార్లమెంటులో ప్రస్తావించి నిధులు తీసుకొస్తామని తెలిపారు.

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంతోపాటు, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను గ్రామాలలో అమలు చేసి గ్రామాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తామని చెప్పారు. వ్యవసాయంపై సమీక్ష సందర్భంగా ఆయిల్ పామ్ కార్యక్రమాలపై అవగాహనా కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామని, జిల్లాలో వ్యవసాయ పరిశోధన కేంద్రం ఏర్పాటుకు ప్రతిపాదనలను రూపొందిస్తున్నట్లు తెలిపారు. అంతకంటే ముందు సమావేశంలో మిర్యాలగూడ, నాగార్జునసాగర్, తుంగతుర్తి, నకిరేకల్, దేవరకొండ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ,కుందూరు జయవీర్ రెడ్డి, మందుల శామ్యూల్ మాట్లాడుతూ ధాన్యం అమ్మకంలో రైతులు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని, మిల్లర్ల వల్ల ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని, అకాల వర్షాల వల్ల నష్ట పోయిన రైతులకు పరిహారం ఇచ్చేలా చూడాలని కోరారు. ఇందుకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పందిస్తూ ఆయిల్ పామ్ తోటల పెంపకం ద్వారా రైతుల సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని, రైతులు పంటల మార్పిడి విధానాన్ని పాటించాలని, అధికారులు, ప్రజాప్రతినిధులు మనసుపెట్టి అవగాహన కల్పిస్తే ఆయిల్ పామ్ తోటలు పెంచేందుకు మంచి అవకాశం కలుగుతుందని, ఎక్కడ వీలైతే అక్కడ ఆయిల్ పామ్ తోటలు పెంచాలని ,ప్రజాప్రతినిధులు, అధికారులు ఇందుకు బాధ్యత తీసుకోవాలని, దేశంలో ఎక్కువగా వరి పండిస్తున్నది తెలంగాణ రాష్ట్రం మాత్రమేనని అన్నారు. ఆయిల్ పామ్ పరిశ్రమ ఏర్పాటుకు వెంటనే చర్యలు తీసుకోవాలని లేదంటే కాంట్రాక్టర్ రద్దు చేస్తామని ఆయన పతంజలి స్వచ్ఛంద సంస్థను హెచ్చరించారు. భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ ద్వారా అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతో జిల్లా అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. దేవరకొండ శాసన సభ్యులు బాలు నాయక్ ఆయా విషయాల పై జరిగిన సమీక్ష సందర్భంగా మాట్లాడారు. పౌరసరఫరాలు, ఉద్యాన, గ్రామీణ అభివృద్ధి తదితర అంశాలపై సమీక్ష జరిగింది. ఎస్పీ శరత్ చంద్ర పవార్ , మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మెన్ అబ్బగోని రమేష్ గౌడ్, అదనపు కలెక్టర్ జె .శ్రీనివాస్ ,జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కేసులోనూ ఇన్వెస్టిగేషన్ పారదర్శకంగా చేయాలి

- పెండింగ్ కేసులు క్లియర్ చేయాలి
- ఎస్పీ శరత్ చంద్ర పవార్

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



ప్రతి కేసులోనూ ఇన్విస్టిగేషన్ పూర్తి పారదర్శకంగా చేయాలని ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశించారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీసు అధికారులతో నిర్వహించిన నెలవారి నేర సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు.పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల గురించి అడిగి, గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ తో పూర్తి పారదర్శకంగా చేయాన్నారు. కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్ని కూలంకుషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాన్నారు. ఫోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలన్నారు. ప్రతి అధికారికి పూర్తి ఇన్వెస్టిగేషన్, స్టేషన్ మేనేజ్మెంట్ తెలిసి ఉండాలని సూచించారు. దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలనిసూచించారు.ప్రమాదాలు జరగకుండా ప్రతీ రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించాలని అన్నారు.జిల్లాలో దొంగతనాలు జరగకుండా పగలు,రాత్రి సమయాల్లో పెట్రోలింగ్ లు చేస్తూ ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని, పాత నేరస్థుల కదలికలపై నిఘా పెడుతూ విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ రాములు నాయక్,ఎస్‌బి డీఎస్పీ రమేష్, నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి, మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర రాజు, దేవరకొండ డీఎస్పీ గిరిబాబు, డీసీఆర్‌బీ డీఎస్పీ సైదా, సైబర్ క్రైమ్ డీఎస్పీ లక్ష్మి నారాయణ , సీఐలు , ఎస్ఐలు పాల్గొన్నారు.

అమరవీరుల స్ఫూర్తితో ..
పోరాటాలకు సిద్ధం కావాలి

- సీపీఐ(ఎం) 21వ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి
- జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి



నవతెలంగాణ -పెద్దవూర

అమరుల స్ఫూర్తితో సమర శీల పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని రాఘవేంద్ర ఫంక్షన్ హాల్లో ఆ పార్టీ మండల 8వ మహాసభ దోరేపల్లి మల్లయ్య అధ్యక్షతన జరిగింది. మహాసభ ప్రారంభ సూచికంగా అరుణ ప్రతాకాన్ని సీనియర్ నాయకులు గజ్జల కృష్టారెడ్డి ఎగరవేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్రోద్యమం నుండి నేటి వరకు జరిగిన అనేక పోరాటాల్లో అమరులైన వీరుల స్ఫూర్తితో భవిష్యత్తులో మరిన్ని సమరశీల ఉద్యమాలకు కార్యకర్తలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.దేశంలో మూడవ సారి అధికారంలోకి వచ్చిన మోడీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం జమిలి ఎన్నికలు తీసుకురావడానికి ప్రయత్నం చేస్తుందని, ఇది ఫెడరల్ స్ఫూర్తికి వ్యతిరేకమని అన్నారు. మోడీ ప్రభుత్వం ప్రైవేటీకరణ విధానాలు అనుసరిస్తూ ప్రభుత్వ రంగ సంస్థలైన రైల్వే ,బీఎస్ఎన్ఎల్, విమానయానం, ఎల్ఐసీ,గనులు, పోర్టు, భూములు ,అడవులు సహజ వనరుల మొత్తాన్ని స్వదేశీ విదేశీ పెట్టుబడుదారులకు దారా దత్తం చేస్తుందని విమర్శించారు. రాజ్యాంగబద్ధంగా ప్రజాస్వామ్య యుతంగా పాలన చేయవలసిన ప్రభుత్వం మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ ప్రజల మధ్యన విద్వేషాలు రెచ్చగొడుతుందన్నారు. ఈ మతోన్మాద విధానాలపై భవిష్యత్తులో ప్రజలను సమీకరించి చైతన్యం చేస్తామని అన్నారు. ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కూన్‌రెడ్డి నాగిరెడ్డి, చినపాక లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని హామీ ఇచ్చిందని ఇంతవరకు మహాలక్ష్మి తప్ప ఏఒక్క పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయలేదని ఇప్పటికైనా ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు.లేకపోతే భవిష్యత్తులో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. డిసెంబర్ 2,3,4 తేదీల్లో మిర్యాలగూడలో జరిగే ఆ పార్టీ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని, 2న జరిగే బహిరంగ సభకు ప్రజలు పెద్ద ఎత్తున తరలిరాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను,నిడమనూరు మండల కార్యదర్శి కందుకూరి కోటేష్,నాయకులు ఎస్ కె బషీర్,చిరు నాగార్జున, పరమేష్, లచ్చు నాయక్, కొండల్, ఆనంద్ పాల్, చుక్క రమేష్, సిహెచ్ లచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అక్రమ మైనింగ్ పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

నవతెలంగాణ -మిర్యాలగూడ

పట్టా భూమిలో అక్రమంగా మైనింగ్ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బాధితుడు శుక్రవారం సబ్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా దామచర్ల మండలం రాళ్ల వాగు తండకు చెందిన ధీరవత్ మోతిరాం మాట్లాడుతూ తన నాన్న పేరు మీద రాళ్లవాగు తండా రెవెన్యూ గ్రామంలో సర్వేనెంబర్ 301/2లో 3.35 ఎకరాల పట్టా వ్యవసాయ భూమి ఉందని తెలిపారు. ఆ భూమికి డిజిటల్, రైతు పట్టాదారు పాసుపుస్తకం కూడా ఉన్నదని చెప్పారు. ప్రస్తుతం శ్రీ ఎస్ సి ఎల్ ఇన్ఫ్రా టెక్ లిమిటెడ్ కంపెనీ ప్రభుత్వం నుండి 439 సర్వే నెంబర్లు 9 గుంటలలో మైనింగ్ పర్మిషన్ తీసుకొని ఆ భూమిలో మైనింగ్ చేయకుండా పక్కనే ఉన్న మా పట్టా భూమిలో అక్రమంగా మైనింగ్ చేస్తున్నారని తెలిపారు. ఈ విషయంపై కంపెనీ వారిని ప్రశ్నిస్తే మాకు అనుమతులు ఉన్నాయని చెప్పి మా భూమిలో మైనింగ్ చేస్తున్నారని పేర్కొన్నారు. మా భూమిలో మైనింగ్ చేస్తున్న కంపెనీ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

నవతెలంగాణ- మునుగోడు

మండలంలోని కొరటికల్ గ్రామానికి చెందిన అయితే రాజు రాధిక అనారోగ్యానికి గురై ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొంది ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబానికి అండగా ఉండేందుకు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైన 60 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును శుక్రవారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే ప్రత్యేక కార్యాలయంలో లబ్ధిదారాలు కుటుంబానికి అందజేశారు . ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు , మండల నాయకులు మందుల బీరప్పు , మాజీ సర్పంచ్ ఎం రాజేష్ గౌడ్, కోర్టికల్ గ్రామ శాఖ అధ్యక్షులు దండు లింగస్వామి , జమ్ముల రామదాస్ , పాపయ్య తదితరులు ఉన్నారు.

మద్ది లింగయ్య సేవలు మరువలేనివి

నవతెలంగాణ -చిట్యాల



సీపీఐ(ఎం) నాయకులు, చిట్యాల రైస్ మిల్లు డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటీయు) మాజీ అధ్యక్షులు మద్ది లింగయ్య జీవితాంతం కార్మిక వర్గ పక్షపాతిగా ఉన్నారని , ఆయన సేవలు మరువలేవని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య అన్నారు. శుక్రవారం పట్టణకేంద్రంలో మద్ది లింగయ్య వర్ధంతి సందర్భంగా ఆయన స్థూపం వద్ద చిత్ర పటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల ఇండ్ల స్థలాల పోరాటంతో పాటు, రైస్ మిల్లు కార్మికుల సమస్యల పరిష్కారం కోసం లింగయ్య చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు.లింగయ్య ఆశయ సాధన కోసం కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, మండల నాయకులు బొబ్బలి సుధాకర్ రెడ్డి, ఐతరాజు యాదయ్య, గుడిసె లక్ష్మినారాయణ, అక్కెనపల్లి నాగయ్య,జిట్ట స్వామి, రైస్ మిల్లు డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శి లు ఏళ్ల మారయ్య,కడగంచి నర్సింహా, సిఐటీయు నాయకులు బాతుక మల్లారెడ్డి,బద్దుల రమేష్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

అర్ధాంతరంగా నిలిచిపోయిన డబుల్ రోడ్డు నిర్మాణ పనులు



దుమ్ము, కంకరతో ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

నవతెలంగాణ - నాంపల్లి

డబుల్ రోడ్డు నిర్మాణ పనులు మొదలుపెట్టి రోడ్డుపై డస్ట్, కంకర పరిచి అర్ధాంతరంగా పనులు నిలిపివేయడంతో దుమ్ము కంకరతో వాహనదారులు, గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతూ అనారోగ్య బారిన పడే పరిస్థితులు నాంపల్లి - చండూరు ఆర్ అండ్ బి రహదారిపై నెలకొన్నాయి. నాంపల్లి మండల కేంద్రం నుండి చండూరు మండలంలోని ఇడికూడా గ్రామం వరకు గత ప్రభుత్వం డబుల్ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించింది. సాధారణ ఎన్నికల అనంతరం కాంట్రాక్టర్ ఈ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించి నాంపల్లి నుండి పెద్దాపురం, రాయికుంటతండా, రాందాసు తండా, నరసింహుల గూడెం వరకు ఉన్న కల్వర్టులను నిర్మించి, రోడ్డు అక్కడక్కడ రోడ్డు వెడల్పు చేసి మట్టి పోయడం జరిగింది. నాంపల్లి హెచ్ పి పెట్రోల్ బంక్ దగ్గర నుండి సుమారు మూడు కిలోమీటర్లు రాయకుంట తండా వరకు ఐదు నెలల క్రితం డబుల్ రోడ్డు విస్తరణ పనులు చేపట్టి కంకర మిల్లు నుండి డస్టుతో కూడిన కంకర టిప్పర్ల ద్వారా తీసుకువచ్చి రోడ్డుపై డస్టు, కంకర పోయడం జరిగింది. ఐదు నెలలుగా కంకర పరిచి తారు రోడ్డు వేయకుండా వదిలివేయడంతో అనునిత్యం చండూరు వైపు వెళ్లే ప్రయాణికులు, పెద్దాపురం రాయకుండా తండా, రాందాసుతండ, నరసింహుల గూడెం ప్రజలు ఆ రోడ్డు నుండి వచ్చే దుమ్ముతో తీవ్ర అవస్థలు పడుతున్నారు. డస్ట్ ఎలర్జీ ఉన్నవారు అనారోగ్య బారిన పడవలసిన పరిస్థితి స్పష్టంగా కనబడుతున్నాయి. అంతేకాకుండా ద్విచక్ర వాహనదారులు వాహనం ఎక్కడ కంకరపై జారీ కింద పడిపోతుందో అనే భయంతో అరచేతిలో ప్రాణాలు పెట్టుకొని ప్రయాణాలు చేయవలసిన పరిస్థితులు నెలకొన్నాయి. పెద్ద వాహనాలు వెళుతున్నప్పుడు కంకర రాళ్లు ఎగిరి రోడ్డుపై నడిచి వెళ్లే వారిపై, చిన్న వాహనాల వారిపై పడి గాయాలు అవుతున్నాయని పలువురు అంటున్నారు. ఐదు నెలలుగా రోడ్డు నిర్మాణం చేపట్టకుండా నిర్లక్ష్యం వహిస్తున్న కాంట్రాక్టర్ వెంటనే తారు రోడ్డు నిర్మాణం చేసి ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

2
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
శనివారం | నవంబర్ 23, 2024 | www.navatelangana.com

24న ఉమ్మడి నల్లగొండ జిల్లా ఓపెన్ చెస్ టోర్నమెంట్

నవతెలంగాణ-సూర్యాపేట



ఉమ్మడి నల్లగొండ జిల్లా ఓపెన్ ,అండర్ 11,15 బాల, బాలికలకు ఈనెల 24 న చెస్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి చెస్ పోటీలు ఓపెన్ ,అండర్ 11, 15 బాల, బాలికలకు స్థానిక (టిటిడి) కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి నగదు బహుమతి తో పాటు షీల్డ్స్ ప్రశంస పత్రాలు అందిస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని ఉమ్మడి నల్లగొండ జిల్లా చదరంగం క్రీడాకారులు ఉపయోగించు కోవాలని కోరారు. వివరాలకు కార్యదర్శి ఎల్.సతీష్ కుమార్ , చరవాణి నెం. 9394753343 సంప్రదించాలని తెలిపారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

నవతెలంగాణ-అర్వపల్లి

గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. సీఐ రఘువీర్ రెడ్డి ఎస్ఐ సిహెచ్ బాలకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. తుంగతుర్తి మండలం వెలుగు పల్లి గ్రామానికి చెందిన గైగుల్ల వీరభద్రయ్య తండ్రి రామయ్య (55) వెలుగు పల్లి నుండి సూర్యాపేటకు గురువారం రాత్రి వెళుతుండగా అర్వపల్లి ఆవాస గ్రామమైన సీతారాంపురం జాతీయ రహదారి 365 వద్దకు రాగానే గుర్తుతెలియని వాహనం ఢీకొని రోడ్డుపై పోసిన ధాన్యం రాజు పై పడడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు పోలీసులకు తెలియజేయడంతో వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందజేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం తుంగతుర్తికి తరలించారు. వారి పెద్ద కుమారుడు సతీష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రాములమ్మ మృతి బాధాకరం

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

నవతెలంగాణ-మునగాల



సీపీఐ(ఎం) సీనియర్ నాయకురాలు ములకలపల్లి రాములమ్మ మరణం బాధాకరమని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. శుక్రవారం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు మాతృమూర్తి ములకలపల్లి రాములమ్మ(95) అనారోగ్యంతో శుక్రవారం కొక్కిరేణి గ్రామంలో మృతి చెందారు. ఆమె మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక పోరాటాలకు నిలయమైన కొక్కిరేణి గ్రామంలో నిరుపేద దళిత కుటుంబంలో పుట్టిన రాములమ్మ తన కొడుకు ములకలపల్లి రాములు ఎన్నో కష్టాలు పడి విద్యాభ్యాసం నేర్పించారని గుర్తుచేశారు. ఈ ప్రాంతంలో సింగిల్ విండో డైరెక్టర్‌గా, జెడ్పీటీసీగా, ఎంపీపీగా, సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీసభ్యులుగా, జిల్లా కార్యదర్శిగా ములకలపల్లి రాములును తయారు చేశారని తెలిపారు. తన కొడుకును కమ్యూనిస్టు ఉద్యమానికి అంకితం చేసిన గొప్ప నాయకురాలు ములకలపల్లి రాములమ్మ అన్నారు. ఆమె ఆశయ సాధన కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్య దర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, మట్టి పెళ్లి సైదులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకటరె డ్డి, పులుసు సత్యం, బుర్ర శ్రీనివాస్, కందాల శంకర్ రెడ్డి, కందగట్ల అనంత ప్రకాష్, వట్టెపు సైదులు, మిట్ట గడుపుల ముత్యాలు, ధనియాకుల శ్రీకాంత్ పాల్గొన్నారు.

బాగా చదువుకొని మంచి పేరు తేవాలి

- పదవ తరగతి పరీక్షలలో 100శాతం ఉత్తీర్ణత సాధించాలి
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్
- టాయిలెట్స్ పూర్తి చేయక పోవడంపై కలెక్టర్ ఆగ్రహం

నవతెలంగాణ-సూర్యాపేట



విద్యార్థులు బాగా చదువుకొని పాఠశాలకు మంచి పేరు తీసుకుని రావాలని జిల్లా కలెక్టర్ తేజస్ తెలిపారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల నెంబర్-2లో కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. మొదటగా స్టాఫ్ రూమ్ లోని ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్ ను పరిశీలించారు. మొత్తం 15 మంది ఉపాధ్యాయులకు గాను 14 మంది హాజరు అయ్యారని ప్రధానోపాధ్యాయులు కలెక్టర్ తో పేర్కొన్నారు. అనంతరం ఆయన టెన్త్ క్లాస్ బి సెక్షన్ లో జరుగుతున్న ఇంగ్లీష్ క్లాసును సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రాసిన నోటు పుస్తకాలను పరిశీలించి చూచి వ్రాత బాగుందని మెచ్చుకున్నారు. విద్యార్థులతో ఇంగ్లీష్ పాఠాన్ని చదివించారు. ఇంగ్లీష్ టీచర్ రమేష్ ను విద్యార్థుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. జరగబోవు పదవ తరగతి పరీక్షలలో 100శాతం ఉత్తీర్ణత సాధించాలని తేలిపారు. విద్యార్థులందరికీ ప్రతి వాచకంలో 70 శాతం మార్కులు రావాలని పేర్కొన్నారు.ఆ విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని కలెక్టర్ కోరారు. అనంతరం మధ్యాహ్న భోజన శాలను సందర్శించి అక్కడ చేస్తున్న వంటలను ఆయన స్వయంగా పరిశీలించారు. వంటశాలలో ఉన్న స్టాకు వివరాల రిజిస్టర్ను పరిశీలించారు, క్లాస్ రూములలో కరెంటు డిమ్ముగా ఉండటం పరిశీలించిన కలెక్టర్ హెడ్మాస్టర్ ఉదయశ్రీని కారణాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో ఉన్న మీటర్ను అర్జెంటుగా మార్చాలని విద్యుత్ శాఖ అధికారులకు కలెక్టర్ ఫోన్ ద్వార తెలిపారు .పాఠశాలలో ఉన్న టాయిలెట్స్ ను పరిశీలించారు, అదనంగా టాయిలెట్స్ నిర్మాణం కోసం చేసిన ప్రతిపాదన మేరకు టాయిలెట్స్ మొదలు పెట్టకపోవడం పై డిఈ పై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. టాయిలెట్స్ త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్‌ఎం ఉదయశ్రీ, ఆర్ మురళీకృష్ణ, ఏ వెంకన్న, ఏ రమేష్, వంట మనిషి దుర్గమ్మ ,అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రపంచమంతా ఎర్రజెండా గాలి వీస్తోంది

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-మునగాల



ప్రపంచ మంతటా ఎర్రజెండా గాలి వీస్తోందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని గణపవరం గ్రామంలో పార్టీ 9వ మండల మహాసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఐ(ఎం) గొప్ప సిద్ధాంతం, ఆశయం, లక్ష్యం కోసం పనిచేస్తుందని చెప్పారు. సమసమాజం కొరకు నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. అసమానతలు లేని సమాజం ఎర్ర జెండాతోనే సాధ్యపడుతుందని చెప్పారు. కమ్యూనిష్టు దేశాలు అన్నిరంగాల్లో ముందుకు పోతు న్నాయని గుర్తుచేశారు. పెట్టుబడిదారి దేశాల్లో ఆర్థిక అశాంతి నిరుద్యోగం పెరిగిపోయిందని ఆరోపించారు. రష్యా ఉక్రెయిన్ ఇజ్రాయెల్ యుద్ధాలకు అమెరికా సామ్రాజ్యవాదమే కారణమన్నారు. యుద్ధాలతో ఇప్పటికీ 50వేల మంది మృత్యువాత పడ్డారని గుర్తుచేశారు. పెట్టుబడిదారి దేశాలు క్రమంగా పతనమవుతున్నాయని తెలిపారు. ఎర్ర జెండా సిద్ధాంతంతోనే న్యాయం జరుగుతుందని తెలిపారు. కేంద్రంలో మోది ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలు అవలంభిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతుకార్మిక వ్యతిరేక చట్టాలను తెచ్చిందని విమర్శించారు. ధరలు పెంచి ప్రజలపై భారాలు మోపిందిన్నారు. లక్షల కోట్ల అదాని ఆస్తులు పెరగటానికి మోదేనన్నారు. అదానికి మోది మంచి ఫ్రండ్‌ని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ఎన్నికల హామీలను విస్మరించారని విమర్శించారు. రాబోయె కాలంలో కాంగ్రెస్ పార్టీపై అసలైన బాంబులు పేల్చేది కమ్యూనిస్టులేని హెచ్చరించారు. సభ ప్రారంభానికి ముందు పార్టీ గ్రామ నాయకులు మాచిరెడ్డి వెంకటరెడ్డి జెండాను ఆవిష్కరించారు. ఇటివల మరణించిన పలువురు నాయకులకు పార్టీ జిల్లా కమిటీ సభలో సంతాపం సానుభూతి తెలిపారు. పార్టీ మండల కమిటీ సభ్యులు వీరు బోయిన వెంకన్న జూలకంటి విజయలక్ష్మి అద్యక్ష తన జరిగిన ఈ మహాసభలో పా ర్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జు న రెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వర రావు, కొలిశెట్టి యాదగిరి రావు, నెమ్మాది వెంకటేశ్వర్లు, డీవైఎఫ్ఐ రాష్ట్ర అద్యక్షులు కోట రమేష్, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకటరెడ్డి, పార్టీ మండల కార్యదర్శి చందా చంద్రయ్య, జె.నర్సింహారావు. ఏక లక్ష్మీ, దేశి రెడ్డి స్టాలిన్ రెడ్డి, బుర్రి శ్రీరాములు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

29న జరిగే సీపీఐ(ఎం) బహిరంగ సభను జయప్రదం చేయండి



- జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

ఈనెల 29న జరిగే ప్రజా ప్రదర్శన, బహిరంగ సభను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో నిర్వహించిన ప్రజానాట్యమండలి జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో మతోన్మాదం రోజురోజుకు పెరిగిపోతుందన్నారు. మతోన్మాదుల గుట్టును రట్టు,దేశాన్ని దోచుకుంటున్న అవినీతి ఆదాని ని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని, పేద ప్రజలను ఆదుకోవాలని పేర్కొన్నారు. ప్రజల సమస్యల పట్ల ప్రజా నాట్యమండలి ఆట ,పాట ,మాట కార్యక్రమాలు నిర్వహించాలని కళాకారులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతంలో ఉన్న జానపద కళాకారులను సమీకరించి ఈ పార్టీ ప్రజా ప్రదర్శనను జయప్రదం చేయాలని కోరారు. నిత్యం పేద ప్రజల కోసం పనిచేస్తున్న సిపిఐఎం మూడవ మహాసభలు సూర్యాపేట పట్టణంలో జరుగుతున్న సందర్భంగా ర్యాలీ నిర్వహించడం జరుగుతోందని తెలిపారు. ఈ ర్యాలీకి ప్రజా కళాకారులు జానపద కళాకారులు పేద ప్రజలు,కార్మికులు, వ్యవసాయ కార్మికులు, రైతులు వివిధ రంగాల్లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ కార్మికులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని ర్యాలీ ,బహిరంగ సభను జయప్రదం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఈనెల 25 నుంచి గ్రామీణ ప్రాంతాల్లో మైక్ ప్రచారం నిర్వహించాలని కళాకారులకు సూచనలు చేశారు. ఈ సమావేశంలో ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వేల్పుల వెంకన్న, అధ్యక్షులు బచ్చలకూర రాంబాబు, ఉపాధ్యక్షులు మహబూ అలీ, మామిడి నాగ సైదులు, సహాయ కార్యదర్శి యాదాకుల ప్రవీణ్ ,జిల్లా కమిటీ సభ్యులు సిరపంగి సోమయ్య, నమ్మాలి సతీష్, బత్తిని రాములు, దున్న అభి పాల్గొన్నారు.

పెండింగ్ డీఏలను విడుదల చేయాలి

- శాసన మండలి సభ్యులు అలుగుబెల్లి నర్సిరెడ్డి

నవతెలంగాణ-ఆత్మకూరు ఎస్



రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పెండింగ్ డీఏలను వెంటనే ప్రకటించి విడుదల చేయాలని శాసనమండలి సభ్యులు అలుగుబెల్లి నర్సిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆత్మకూర్ ఎస్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను వారు సందర్శించి మాట్లాడారు. పెరిగిన ధరలకు అనుగుణంగా ఇవ్వాల్సిన డీఏలను వెంటనే ప్రకటించాలని, దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న వివిధ సప్లమెంటరీ బిల్లులైన సంపాదిత సెలవులు, జీపిఎఫ్ రుణాలు, మెడికల్ రీయంబర్స్మెంట్,పెన్షన్ బకాయిలను వెంటనే ఆర్థిక శాఖ ద్వారా క్లియర్ చేయాలని సూచించారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు సంబంధించి ఆరోగ్య కార్డులు, జీరో వన్ జీరో వేతనాలు అమలు ,ఉపాధ్యాయుల ప్రమోషన్లను అమలు చేయాలని సూచించారు. ప్రీ ప్రైమరీ తరగతులను అంగన్వాడీల్లో కాకుండా ప్రాథమిక పాఠశాలలోనే నిర్వహించాలని తెలిపారు. కేజీబీవీ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు టైం స్కేల్ వర్తింపచేయాలని మరియు వివిధ రకాల సెలవులను వర్తింప చేయాలని సూచించారు. వివిధ మేనేజ్మెంట్ లోని గురుకుల పాఠశాలలో పనివేలను సరిచేయాలని, గురుకుల పాఠశాల ఉపాధ్యాయులకు ఆరోగ్య కార్డులు మంజూరు చేయాలని తెలియజేశారు. ఈ సమావేశంలో సూర్యాపేట జిల్లా టీఎస్ యుటిఎఫ్ జిల్లా కోశాధికారి జి వెంకటయ్య ,జిల్లా కార్యదర్శి చిలక రమేష్ ,ఆత్మకూరు మండలం అధ్యక్షుడు పీ. కరుణాకర్ రెడ్డి ,నూతనకల్ మండల అధ్యక్షుడు కే. రాజన్న ,ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీను, మద్దిరాల మండల అధ్యక్షుడు పి. అభినవ్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

- పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు

నవతెలంగాణ-తుంగతుర్తి



ఈనెల 29,30 డిసెంబర్ ఒకటవ తేదీల్లో సూర్యాపేట జిల్లా సీపీఐ(ఎం)తృతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు విజ్ఞప్తి చేశారు.గురువారం మండల పరిధిలోని అన్నారం గ్రామంలో ఇంటింటి సీపీఐ(ఎం) ప్రచారంలో ఆయన మాట్లాడుతూ పార్టీ నిరంతరం జిల్లాలో ఉన్న మౌలికమైన ప్రజా సమస్యల పరిష్కారం కోసం, అపరిష్కృతంగా ఉన్న విద్య, వైద్యం, చేతివృత్తులు ,రైతు ,కార్మిక, మహిళా సమస్యలపై నిరంతరం అనేక పోరాటాలను చేపట్టిందన్నారు.ఎస్సారెస్పీ కాలువ ఛానల్ కెనాల్స్ పేరు,లిఫ్ట్ ఇరిగేషన్ సమస్యల పరిష్కారానికి అసంఘటిత రంగ కార్మికుల సమస్యల పరిష్కారానికి, ఉపాధి హామీ చట్టం అమలు కోసం సీపీఐ(ఎం) క్రియాశీలక పాత్ర పోషిస్తుందన్నారు.నిరంతరం పెరుగుతున్న పెట్రోల్ డీజిల్ ధరలకు వ్యతిరేకంగా రాజీలేని పోరాటం చేస్తుందని అన్నారు.దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలు, ప్రజా వ్యతిరేక విధానాలు అమలు చేస్తుందని అన్నారు. మతం పేరుతో రాజ్యాంగ వ్యవస్థపై తీవ్రమైన దాడి చేస్తుందని అన్నారు.అందుకే ఈ దేశ భద్రత కోసం సమైక్యత కోసం సిపిఎం పార్టీ ముందుంటుందని అన్నారు. మహాసభల సందర్భంగా ఈ నెల 29న భారీ ప్రదర్శన బహిరంగ సభ ఉంటుందని, ఈ నెల 30, డిసెంబర్ 1 తేదీలలో ప్రతినిధుల సభ ఉంటుందని,ఈ రెండు రోజులు భవిష్యత్తు ఉద్యమాలకు రూపకల్పన చేసుకుని జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రణాళిక రూపొందించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్,శాఖ కార్యదర్శి పాలబిందెల జానయ్య,వెంకటరత్నం,బాలయ్య, యాదగిరి,బిక్షం తదితరులు పాల్గొన్నారు.

నేరపూరిత చర్యల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-చిలుకూరు

నేరపూరిత చర్యల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని తెర సంస్కృతిక కళామండలి వ్యవస్థాపక అధ్యక్షులు వేముల వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మండలంలోని కవితా కళాశాలలో అఖిలభారత యువజన సమైక్య ఏఐవైఎఫ్ సూర్యాపేట జిల్లా సమితి ఆధ్వర్యంలో డ్రగ్స్ మత్తు పదార్థాల నిర్మూలన సమాజ అభివృద్ధిలో నేటి యువత పాత్ర అనే అంశంపై అవగాహన సదస్సుకు ముఖ్యఅతిథిగా వచ్చిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం యువత చెడు వ్యసనాలకు బానిసై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు సామాజిక అంశాలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలన్నారు అలవాట్లకు దూరం కావాలన్నారు గంజాయి కో కైన్ తదితరు లాంటి నిషేధిత డ్రగ్స్ కు 15 నుండి 25 సంవత్సరాల లోపు విద్యార్థులు ఆకర్షితులవుతున్నారని ఈ విధానాలు రాష్ట్ర అభివృద్ధికి విగాతం కలిగిస్తాయిన్నారు సమాజ మార్పు కోసం ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తూ యువతను చైతన్య పరుస్తున్న ఏఐవైఎఫ్ బృందాన్ని అభినందించారు ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీకాంత్ సూర్యాపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చిలక రాజు శ్రీనివాస్ చేపూరి కొండలు కవితా కళాశాల కరస్పాండెంట్ మాదాల శ్రీధర్ అనంతుల రాము మధు సందీప్ లింగరాజు సైదులు వీరయ్య భరత్ మహేష్ శ్యాంసుందర్ పైయాజు పాల్గొన్నారు.

గుంటి కృష్ణ కుమార్‌కు ఓయు డాక్టరేటు

నవతెలంగాణ-సూర్యాపేట



ఉస్మానియా యూనివర్సిటీ జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ విభాగంలో పబ్లిక్ పెర్సెప్షన్స్ ఆన్ పోలీసింగ్ అండ్ లా అండ్ ఆర్డర్ యాన్ ఎక్సప్లొరేటరీ స్టడీ ఆన్ రోల్ ఆఫ్ మీడియా ఇన్ హైదరాబాద్ అనే అంశం పై ప్రొఫెసర్ శ్యామ్ సుందర్ పర్యవేక్షణలో పరిశోధన చేసిన గంటి కృష్ణ కుమార్ కు ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ ను ప్రదానం చేసింది. జిల్లాలోని కల్లూరు గ్రామానికి చెందిన రాఘవయ్య ,సరోజనమ్మ దంపతులకు జన్మించిన కృష్ణ కుమార్ గత 15 సంవత్సరాలుగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జర్నలిజం విభాగానికి సేవలందించి ప్రస్తుతం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కళాశాలలో జర్నలిజం విభాగంలో సీనియర్ ఆధ్యాపకుడిగా విధులు నిర్వహిస్తున్నారు. న్యూ ఎడ్యుకేషన్ పాలసీ, సస్టైనబుల్ డెవలప్మెంట్, మీడియా ఎఫెక్ట్స్ ఆన్ పబ్లిక్ పర్సెప్షన్స్ ఆఫ్ పోలీసింగ్ అండ్ లా అండ్ ఆర్డర్, అడ్వటైజింగ్ పాలసీస్ అనే అంశాలపై జాతీయ అంతర్జాతీయ పరిశోధనా పత్రాలను అందజేశారు. గుంటి కృష్ణ కుమార్ కు ఓయూ డాక్టరేట్ డిగ్రీ లభించడం పట్ల అధ్యాపకులు, విద్యార్థులు, జర్నలిస్టులు, మిత్రులు, కళాశాల యాజమాన్యం, కుటుంబ సభ్యులు అభినందనలు తెలిపారు.

డ్రగ్స్, సైబర్ నేరాలపై అవగాహనా సదస్సు



నవతెలంగాణ-చిలుకూరు

డ్రగ్స్, సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని చిలుకూరు ఎస్ఐ సురభి రాంబాబు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల, కళాశాలలో ఎస్పీ సన్ ప్రీతి సింగ్ ఆదేశాల మేరకు సైబర్ నేరాల పైన కళాబృందంతో అవగాహన కల్పించిన సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ సైబర్ నేరాలపై గంజాయి డ్రగ్స్ మత్తు మందులు గుట్కాపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు . ప్రతి గ్రామంలోని కళాశాలలో చదువుకునే విద్యార్థిని విద్యార్థులు ఇంటర్ నెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని సైబర్ మోసగాళ్ల వలన మోసాలకు గురికావద్దన్నారు. బ్యాంకు ఖాతా ఏటీఎం వివరాలు ఓటీపీలు ఇతరులు ఆశ పెడితే గురికావొద్దన్నారు. మొబైల్ ఫోన్లలో వచ్చే అనవసరపు వ్యాపులను క్లిక్ చేయొద్దు అన్నారు పైన పేర్కొన్న విషయాలు ఎవరికైనా తెలిస్తే వెంటనే పోలీస్ శాఖకు ఫోన్ చేయాలని సూచించారు. అనంతరం పోలీస్ కళాబృందం పాటలతో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఐ వెంకటేశ్వరరావు, ఎస్ బి హెడ్ కానిస్టేబుల్ సురేష్, కళాబృందం ఇన్చార్జి ఎల్లయ్య, గోపయ్య నాగార్జున, గురు లింగం, చారి ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'గెలుపోటములు కాదు.. పోటీలో ప్రాతినిధ్యం ముఖ్యం'

నవతెలంగాణ-కోదాడరూరల్



గెలుపు ఓటములు కాదు పోటీలో ప్రాతినిధ్యం వహించడం ముఖ్యమని ప్రిన్సిపాల్ సులోచన అన్నారు. శుక్రవారం నడిగూడెం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ బాయ్స్ హై స్కూల్లో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి చెకు ముఖి టాలెంట్ టెస్ట్‌లో అత్యంత ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్‌కు ఎంపిక అయిన శ్రీ సాయి పబ్లిక్ స్కూల్ విద్యార్థులను ఆ పాఠశాల, ప్రిన్సిపాల్ సులోచన, కరస్పాండెంట్ మహేష్‌లు అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. పోటీ పరీక్షలు సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించడం తో పాటు విద్యార్థుల విజ్ఞాన సముపార్జన వారధిగా ఉండే చెకుముఖి టాలెంట్ టెస్ట్ లు ఉపయోగం పడుతాయని, పోటీ ఏదైనా గెలుపు,ఓటములు కాదు ప్రాతినిధ్యం వహించడం ముఖ్యమని ఆలా చేసినప్పుడు విద్యార్థులలో పోటీతత్వం పెరిగి ఎన్నో అనుకోని విజయాలను సాధిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపా ధ్యాయులు వీరయ్య, సైదులు, హర్ష రాంబాబు, లక్ష్మి, రమ్య, వైదేహి, మల్లిక, కరుణ, రజియా, నాగమణి, వీరకుమారి, దీన, జ్యోతి పాల్గొన్నారు.

బొంత శ్రీనివాస్ రెడ్డి 17వ వర్థంతి సభ

నవతెలంగాణ-మునగాల



మండలం పరిధిలోని నర్సిం హులగూడెంలో శుక్రవారం బొంత శ్రీనివాస్‌రెడ్డి 17వ వర్థంతిని పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ అందించిన సేవలను కొనియా డారు.అంతకు ముందు ఆయన విగ్రహాని పలువురు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రాపోలు సూర్యనారాయణ, జూ లకంటి కొండారెడ్డి,ఐద్వా రాష్ట్ర కా మిటి సభ్యులు జూలకంటి విజ యలక్ష్మి, నంది పాటి శేఖర్,బొంత స్వరూప,మారం వెంకటరెడ్డి,సీతా రాములు, ఎల్లమ్మ లక్ష్మమ్మ, ఈద్ మ్మ, సతీష్,మైసయ్య, సత్యనారా యణ పాల్గొన్నారు.

చెన్నకేశవ దేవస్థానంలో శాంతి కల్యాణం

నవతెలంగాణ-సూర్యాపేట రూరల్

మున్సిపాలిటీ పరిధిలోని పిల్లలమర్రి శ్రీలక్ష్మి చెన్నకేశవ దేవస్థానంలో కార్తీకమాసం సందర్భంగా శుక్రవారం శాంతి కళ్యాణం నిర్వహించారు. ఉదయం స్వామివారికి ప్రత్యేక పుష్పాలంకరణ నిర్వహించి తదుపరి అర్చకులు ముదుంబై రఘువరన్ ఆచార్యులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయంలో కొలువుదీరిన శ్రీ లక్ష్మి సమేత చెన్నకేశవ స్వామి ఉత్సవ మూర్తులను విశేషంగా అలంకరించి తదుపరి శాంతి కళ్యాణ మహోత్సవాన్ని మరింగంటి వరదాచార్యులు నిర్వహించారు. కళ్యాణంలో దంపతులు ఆలయ కమిటీ చైర్మెన్ డాక్టర్ గూకంటి రాజాబాబు రెడ్డి స్వరూప గడ్డం వెంకటేశ్వర్లు ధనలక్ష్మీ చింత సైదులు ఎర్రమ్మ, భక్తులు ముదుంబై సారిక, రంగమణి, గవ్వ విజయలక్ష్మి, దేవరశెట్టి సంధ్య పద్మ జయమ్మ, గవ్వ అహల్య సువర్ణ, శ్రీదేవి, అంకం బిక్షం మల్లీశ్వరి, తూటిపల్లి జానకమ్మ పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే రాక

నవతెలంగాణ-నూతనకల్

తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి నేడు రానున్నట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

గ్రామాలభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

- తహసీల్దార్ శ్రీనివాసులు

నవతెలంగాణ-అర్వపల్లి

గ్రామాలభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని తహసీల్దార్ జె.శ్రీనివాసులు ఎంపీడీవో సత్యనారాయణ రెడ్డిలు అన్నారు. మండల కేంద్రంలోనూ కాసర్లపాడు కొమ్మల గ్రామంలో ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు తెలంగాణ సాంప్రదాయాన్ని చాటే ప్రదేశంతో పాటు ప్రభుత్వ పథకాలను కాలాత్మకంగా వివరించారు. తెలంగాణ సాంస్కృతిక సారధి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు వెన్నెల నాగరాజు, ఈర్ల సైదులు ,కాటి నాగరాజు, మాగి శంకర్, ఉదయ్ పాలకుర్తి శ్రీకాంత్, మేడిపల్లి వేణు పాక ఉపేందర్, మంజుల, సిరిపంగి రాధ ,పోతరాజు శిరీష పాల్గొన్నారు.

జెడ్పీహెచ్‌ఎస్‌ను సందర్శించిన ఎంపీఓ

నవతెలంగాణ-నేరేడుచర్ల

మండల పరిధిలోని దిర్శించర్ల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శుక్రవారం ఎంపీఓ హరిసింగ్ సందర్శించారు. పాఠశాలలో మెనూ, మధ్యాహ్నభోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు అందించే మధ్యాహ్నం భోజనం మెనూ విషయంలో ఎలాంటి రాజీ పడకుండా నాణ్యమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమాదేవి పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

'బీఆర్ఎస్ విధానాలనే కాంగ్రెస్ అమలు పరుస్తోంది'

నవతెలంగాణ-గరిడేపల్లి

బీఆర్ఎస్ విధానాలనే కాంగ్రెస్ అమలు పరుస్తోంది అని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎస్ కే యాకూబ్ అన్నారు శుక్రవారం మండల పరిధిలోని అబ్బిరెడ్డిగూడెం గ్రామంలో ఈనెల 29 సూర్యాపేటలో జరిగే సీపీఐ(ఎం) పార్టీ జిల్లా మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఉచిత పథకాలు ప్రవేశపెట్టి వాటి అమలులో చిత్తశుద్ధి లేకపోవడం వలన ఆ ప్రభుత్వం ధనికులకు భూ స్వాములకు మాత్రమే సేవ చేసిందని పేదవాళ్లకు చేసింది ఏమీ లేదని అందుకనే బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రతిపక్షంలో కూర్చోబెట్టారు ప్రజలు అని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 11 నెలలు అవుతున్న రేషన్ కార్డులు లేవు కొత్త పెన్షన్లు లేవు ఇందిరమ్మ ఇండ్లు లేవు ఉచిత గ్యాస్ కూడా అమలు కావటం లేదని అన్నారు. పథకాల విషయంలో ప్రజలు తీవ్ర ఆందోళనలో ఉన్నారని మాటలు కాకుండా చేతలతో ప్రజల ముందుకు రావాలని ఇచ్చిన హామీలు అమలు చేస్తే స్థానిక ఎన్నికల్లో ముందుకు పోవటానికి అవకాశం ఉంటుందని ఈ కార్యక్రమంలో నిమ్మల మౌనిక, కిరణ్, ఆదిలక్ష్మి, స్వాతి, గుడుపు నారాయణమ్మ, రజియా బేగం, పటాన్ భాషా, రోశమ్మ, కిరీటమ్మ, రేవూరి సత్యం, జి కుమారి, జి ప్రశాంత్, సందీప్ పాల్గొన్నారు.

ఓపీ బ్లాక్ నిర్మాణానికి నిధులు మంజూరు

నవతెలంగాణ-హుజూర్‌నగర్ టౌన్

నియోజకవర్గ కేంద్రమైన హుజూర్‌నగర్ పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో ఓపి బ్లాక్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించినట్లు రాష్ట్ర భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వైద్యశాలలో పార్కింగ్ షెడ్,ధోభీ ఘాట్ నిర్మాణాలతో పాటు అదనపు ట్రాన్స్ ఫార్మర్ల మంజూరు కు రూ.3.60 కోట్లు విడుదల చేస్తూ ప్రభుత్వం ద్వారా ఉత్తర్వులు జారీ చేయించారు. వైద్యశాలలో అన్ని రకాల మౌలిక వసతులను ఏర్పాటు చేయించి తద్వారా ప్రజలకు మెరుగైన వైద్యం అందేలా చొరవ చూపుతున్నట్లు ఆయన తెలిపారు. కాగా వైద్యశాలలో ఓ.పి బ్లాక్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించడం పట్ల నియోజకవర్గానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

లక్ష కుంకుమార్చన పూజలు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని రామాలయంలోనూ శివాలయంలోనూ కార్తీకమాసం సందర్భంగా శుక్రవారం లక్ష కకుమార్చన పూజలు నిర్వహించినట్లు ఈవో కొండారెడ్డి తెలియజేశారు ఉదయానే శాస్త్రోక్తంగా అర్చనలు చేసి లక్ష్మి తులసి పూజ నిర్వహించి వీధుల గుండా ఊరేగించారు వేణుగోపాల స్వామి గోదా స్వాములకు శాస్త్రోక్తంగా వస్త్రధారణ చేసి పాటు పూజలు శాస్త్ర ప్రకారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో రైతు మహిళా భక్తులు ప్రస్య పిచ్చమ్మ ఈవో కొండారెడ్డి మాజీ సర్పంచ్ కోట సూర్యప్రకాష్ పొనుగుపాడు అశోక్ కంచర్ల అరవింద్ రెడ్డి మురళీ కృష్ణమాచార్యులు దామోదర ఆచార్యులు పురోహిత బృందం పాల్గొన్నారు.

నవతెలంగాణ
యాదాద్రి భువనగిరి
శనివారం | నవంబర్ 23, 2024 | www.navatelangana.com

ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లో డీఎంహెచ్‌ఓ తనిఖీ



నవ తెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ అనంతారంను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మనోహర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజూ మెడికల్ ఆఫీసర్లకు నిర్వహించే కలెక్టర్‌తో జరిగే మీటింగ్‌లో హాజరయ్యారు. రికార్డులను, రిజిస్టర్‌లను పరిశీలించారు. క్రమంతప్పకుండా ఓపి సేవలు అందించాలని, గర్భిణులు, చిన్నపిల్లలకు వ్యాధుల యొక్క టీకాలు సకాలంలో వేయాలని కోరారు. ఎన్సిడి క్లినిక్‌ను ప్రతి గురు, శుక్రవారాల్లో నిర్వహించాలని, సోమవారం గర్భిణుల ప్రత్యేకమైన క్లినిక్‌ను నిర్వహించాలని తెలిపారు. లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్ వచ్చేనెల డిసెంబర్ రెండవ తేదీ నుండి 15 వరకు జరుగుతుందని లెప్రసీ రహిత సమాజానికి ప్రతి ఒక్క ఆశా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం డాక్టర్ మురళీ మోహన్, సురేష్ రమాదేవి పాల్గొన్నారు.

పీహెచ్‌సీని సందర్శించిన జిల్లా ఇమ్యునైజేషన్ ఆఫీసర్



నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

మండలంలోని బొల్లెపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ఇమ్యునజేషన్ అధికారి డాక్టర్ రామకృష్ణ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రొటీన్ ఇమ్యునైజేషన్ మైక్రో యాక్షన్ ప్లాన్ ట్రైనింగ్ నిర్వహించామన్నారు. రొటీన్ ఇమ్యునైజేషన్ కోసం ఖచ్చితమైన మైక్రో యాక్షన్ ప్లాన్ తయారీకి ప్రాధాన్యత ఇవ్వాలనీ, 100శాతం వ్యాక్సినేషన్ లక్ష్యాన్ని సాధించాలనీ కోరారు. ఆర్‌సిహెచ్, కో-విన్ పోర్టల్లలో సమయానుకూలంగా కచ్చితమైన సమాచారం నమోదు చేయడంపై దృష్టి సాధించాలనారు. ఏఎన్‌ఎంలు, ఆశాలు, అంగన్‌వాడీ కార్మికుల మధ్య సమన్వయాన్ని పెంపొందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఈబి సత్యనారాయణ, పీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ యామిని శృతి పాల్గొన్నారు.

తెల్ల రేషన్ కార్డులు అందేదెప్పుడో..?



గత కొన్నేండ్లుగా పేదకుటుంబాలకు తెల్లరేషన్ కార్డు కలగానే మిగిలిపోతోంది. కొత్తగా పెళ్లైన వాళ్లు, ఉమ్మడి కుటుంబం నుంచి వేరుపడిన పేదలు తెల్ల రేషన్ కార్డు లేక అనేక ఇబ్బందులు పడుతూ.. ప్రభుత్వం కల్పించే అనేక సంక్షేమ పథకాలకు దూరమవుతున్నారు. గత ప్రభుత్వం తొమ్మిదేండ్లుగా ఒక్క తెల్ల రేషన్ కార్డు ఇవ్వలేదు. కనీసం కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా వస్తాయేమోనని ఎదురుచూసిన పేదలకు ఏడాదిగా నిరాశే ఎదురౌతోంది.

- ఏండ్లు గడుస్తున్నా.. పేదలకందని తెల్ల రేషన్ కార్డులు
- ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నింటికీ రేషన్‌కార్డే ప్రామాణికం !
- సబ్సిడీ నిత్యావసరాలకు దూరమౌతున్న అనేక కుటుంబాలు
- అదిగో వచ్చె.. ఇదిగో వచ్చే అంటూ కాలమెల్లదీస్తున్న ప్రభుత్వాలు

నవతెలంగాణ-ఆలేరు టౌన్

అర్హులైన పేదలందరికీ తెల్ల రేషన్ కార్డులు ఇవ్వాలని సీపీఐ(ఎం), వామపక్ష పార్టీలు ఏండ్లుగా ఉద్యమిస్తూనే ఉన్నాయి. ఎన్నికైన నేతలు పేదలకు తెల్లరేషన్ కార్డులు ఇస్తామని అన్ని రకాల సరుకులు అందజేస్తామని చెబుతున్నప్పటికీ, హామీ అమలుకు మాత్రం నోచుకోవడం లేదు. దీంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు అందని దాక్షగానే మిగిలిపోయాయి.

2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేసిన, ఆయా పార్టీల అభ్యర్థులు, ఇండిపెండెంట్ అభ్యర్థులు, మండలంలోని నిరుపేదలందరినీ గుర్తించి, తెల్ల రేషన్ కార్డులు మంజూరు చేసేయడంతోపాటు,రేషన్ షాపుల ద్వారా 19 రకాల నిత్యవసర సరుకులు బియ్యం, కందిపప్పు, చక్కెర, ప్రభుత్వ వంటనూనె, ఎల్లిగడ్డ, ఉల్లిగడ్డ ,జీలకర్ర, గోధుమలు, వంటింటికి కావలసిన అన్ని రకాల వస్తువులు అందజేస్తామని చెప్పినప్పటికీ, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం గడుస్తున్న హామీ అమలు కాలేదు. ఎన్నికలు జరిగిపోయి సంవత్సరం గడుస్తున్నా హామీల అమలుకు కృషి జరగలేదని ప్రజలు వాపోతున్నారు.

గత 20 సంవత్సరాలుగా ప్రభుత్వ పెద్దలు, అర్హులైన పేదలకు తెల్ల రేషన్ కార్డులు ఇవ్వలేక చేతులెత్తేశారని చెప్పాలి. వైట్ కార్డు లేని కారణంగా పేదరికంలో ఉన్నప్పటికీ వైద్య ఖర్చులు, ప్రభుత్వ సంక్షేమ పథకాల కోసం అర్హత పొందలేకపోతున్నారు. ఏదైనా అనారోగ్యం తలెత్తినప్పుడు లక్షల్లో పేదల వైద్య ఖర్చులు భరించాల్సి వస్తుంది. అసలైన నిరుపేదలు గత 30 సంవత్సరాలుగా ఆలేరు పట్టణంలో నివాసం ఉండి, వివాహాలు చేసుకొని, కొత్త కుటుంబాలు వేరుపడి అద్దె ఇళ్లలో ఉంటున్న కుటుంబాలు అధిక సంఖ్యలోనే ఉన్నాయి. వారికి ఇల్లు నిర్మాణం కొరకు ప్రభుత్వం భూమిని కేటాయించాలని, లేనియెడల అందుబాటులో ఉన్న చోట కొనుగోలు చేసి పేదలకు ఇవ్వాలని కోరుతూ సీపీఐ(ఎం), సీపీఐ పార్టీలు అనేక ప్రజా ఉద్యమాలు నిర్వహించాయి. నిరాహార దీక్షలు రిలే దీక్షలు చేపట్టాయి. అయినా అధికారులు పాలకులు స్పందించిన పాపాన పోలేదు. ఆలేరు పురపాలక సంఘం, మరియు మండలంలోని 14 గ్రామాలలో, ఆవాస గ్రామాలలోని పేదలను అధికారులు గుర్తించి తెల్ల కార్డులు అందించాలని పేదలు వేడుకుంటున్నారు.

మత్స్యసంపదలో దేశానికే ఆదర్శంగా ఉండాలి

- చెరువుల్లో చేప విత్తనాలు విడిచిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

దేశానికే తెలంగాణ రాష్ట్రం ఆదర్శమయ్యే విధంగా చేప పిల్లల ఉత్పత్తిలో ముందు ఉండాలని ఉక్కు సంకల్పంతో ప్రభుత్వం కృషి చేస్తుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. యాదగిరిగుట్ట మండలంలోని పలు గ్రామాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చేప పిల్లల విత్తనాలను విడుదల చేసారు. యాదగిగుట్ట మండలం మల్లాపూర్, వంగపల్లి, కాచారం, సాధువేల్లి గ్రామాల్లో ఉన్నటువంటి చెరువుల్లో చేపపిల్లల విత్తనాలను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ మత్స్యకారుల కుటుంబాలను ఆదుకునే విధంగా ప్రత్యేక శ్రద్ధ ప్రభుత్వం తీసుకుంటుందని అన్నారు. రాష్ట్రంలో భారీ వర్షాలు పడినా కూడా ఆలేరు నియోజకవర్గంలో వర్షాలు బాగా పడలేదు ఏ చెరువు నిండా లేదు అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డిల సహకారంతో 90 చెరువులు నింపుకున్నామని అన్నారు. కొండపోచమ్మ, తపస్పల్లి, మల్లన్న సాగర్, దేవాదుల వంటి ప్రాజెక్టులతో ఆలేరు నియోజకవర్గంలోని ఏడు మండలాలు సస్యశ్యామలం చేసే దిశగా ప్రయత్నిస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం కాంట్రాక్టులకు ఇచ్చి బిల్లులు చెల్లించకపోవడం తోటి కొంత ఆలస్యం అయిందని అన్నారు. జిల్లాలోనే 60 లక్షల చాప పిల్లల పంపిణీ చేపట్టినామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి, మండల పార్టీ అధ్యక్షుడు కానుగు బాలరాజు గౌడ్, మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, మాజీ ఎంపిటిసి ఎడ్ల సుగుణమ్మ రాంరెడ్డి, డైరెక్టర్ వాకిటి కృష్ణ, మదర్ డైరీ డైరెక్టర్ కల్లేపల్లి శ్రీశైలం, మాజీ ఎంపిటిసి కర్రే విజయ వీరయ్య, మాజీ సర్పంచ్ సత్యనారాయణ, మండల ఓబీసీ మోర్చా చైర్మన్ శిఖ అరవింద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సుమారు 22 లక్షల మంది రైతులకు రూ.18 వేల కోట్ల రుణమాఫీ



- పంచాయతీ రాజ్ అండ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి అనసూయ (సీతక్క)
- రూ.210 కోట్ల వ్యయంతో మిషన్ భగీరథ పైపు లైన్ నిర్మాణం
- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 22 లక్షల మందికి రైతులకు రూ.18 వేల కోట్ల రుణమాఫీ జరిగిందని పంచాయతీ రాజ్ అండ్ గ్రామీణభివద్ధి శాఖ మంత్రి సీతక్క (అనసూయ) అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా, యాదగిరిగుట్టలో శుక్రవారం కొమురవెల్లి మల్లన్న సాగర్ రిజర్వాయర్ నుండి ఆలేరు, భువనగిరి నియోజకవర్గాలకు ప్రజలకు సురక్షితమైన మంచినీరు అందించడానికి రూ.210 కోట్లతో 16 కిలోమీటర్ల వరకు పైపు లైన్ నిర్మాణం పనులకు మంత్రి సీతక్క శంకుస్థాపన చేశారు. రాష్ట్ర ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్‌చార్జి మంత్రి ,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డితో కలసి పైలాన్ ఆవిష్కరించారు. సీతక్క మాట్లాడుతూ ఈ పథకం ద్వారా 526 గ్రామాలకు తాగునీరు అందించనున్నట్టు తెలిపారు. 25వేల కోట్లతో ప్రతి మారుమూల గ్రామాలకు డబుల్ రోడ్లు, లింక్ రోడ్లు, సిమెంట్ రోడ్లు వేయనున్నట్టు తెలిపారు. ప్రతి మహిళ ఉచితంగా బస్ సౌకర్యం కల్పించడం ద్వారా మూడు, నాలుగు వేల రూపాయలు ఆదా చేసుకుంటున్నారన్నారు. ప్రభుత్వం వచ్చిన తరువాత యువతకు 50 వేల ఉద్యోగాలు ఇచ్చామని, ఇంకా ఉద్యోగాలకు నోటిఫికేషన్ వేయనున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో 26వ తేదీన గ్రామ పంచాయతీ ఉత్సవాలు నిర్వహించనున్నట్టు చెప్పారు. గ్రామ పంచాయతీ వారోత్సవాలకు రూ.2 వేల కోట్ల నిధులు మంజూరు చేసినట్టు తెలిపారు. మారుమూల ప్రాంతాల్లో ప్రజలకు తాగునీరు అందడం లేదని మంచినీటి కోసం ప్రజలు ఇబ్బంది పడుతున్నందున ఈ మంచినీటి కోసం కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. గాలి తర్వాత మనిషికి కావాల్సింది మంచినీరు అని అన్నారు. రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ భక్తుల సౌకర్యార్థం రూ.210 కోట్లతో మంచినీరు అందించనున్నట్టు తెలిపారు. 16 కిలోమీటర్ల దూరం వరకు పైప్ లైన్ ను ప్రాజెక్టు పనులు ప్రారంభిస్తున్నట్టు తెలిపారు.18 కోట్లతో వడపర్తి నుండి చీకటి మామిడి వరకు రోడ్ల పనులు జరుగుతున్నాయన్నారు. కొలనుపాక బ్రిడ్జి రోడ్డు, యాదాపూర్ తండా నుండి జలాల్ పూర్ రోడ్డు లు మంజూరు చేసినట్టు చెప్పారు. మూసీ శుద్ధీకరణ చేసి గోదావరి నీళ్లను తీసుకొని బస్వాపూర్, గంధమల్ల 1.5 టీఎంసీల నీళ్ళ నింపి, లక్షన్నర ఎకరాలకు సాగునీరు అందిస్తామని తెలిపారు. గోదావరి జలాలతో 90 చెరువులను నింపడం జరిగిందన్నారు. భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటివరకు 22 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేశామన్నారు. 11 నెలల కాలంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్టు తెలిపారు. ప్రభుత్వ విప్,ఆలేరు శాసనసభ్యులు మాట్లడుతూ ఆలేరు, భువనగిరి సెగ్మెంట్‌లో మంచినీటి సమస్య ఉండదన్నారు. స్వయంగా ముఖ్యమంత్రి మూసీ పాద యాత్ర చేసి మూసీ ప్రక్షాళనకు కట్టుబడి ఉందన్నారు. ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సహకారంతో డిప్యూటీ సీఎంని కలవడం జరిగిందని, మంత్రి సీతక్క బస్వాపూర్ రిజర్వాయర్ నిర్వాసితులకు త్వరలోనే నష్టపరిహారం చెల్లించడం జరుగుతుందని తెలిపారు. సైదాపురం గ్రామస్తులకు నష్టపరిహారం కింద 30 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఆలేరు నియోజవర్గంలో కొన్ని మారుమూల గ్రామాలకు బస్సు సౌకర్యం లేదని గ్రామాలకు రోడ్లు వేసి అభివద్ధి చేయాలని మంత్రిని కోరారు. రానున్న మూడు నెలల్లో ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగు నీరు అందిస్తామన్నారు. భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భువనగిరి నియోజకవర్గములో నీరు విషతుల్యం అయినందున స్వచ్ఛమైన మంచినీరు అందించడం జరుగుతుందన్నారు. ఈ పథకం ద్వారా మంచినీరు రావడం వల్ల ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. మంచినీరు ఫిల్టర్లు లేకుండా నీరు తాగడం జరుగుతుందని తెలిపారు. మూసీ పునర్జీవనం వల్ల స్వచ్ఛమైన తాగు, సాగునీరు అందించడం జరుగుతుందని అన్నారు. త్వరలో ఇందిరమ్మ ఇల్లు కూడా మంజూరు చేయనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు, రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి, భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి కష్టారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ సుధా హేమేంధర్ గౌడ్, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మెన్ చైతన్య, కాంగ్రెస్ మండల అధ్యక్షులు కానుగు బాలరాజు గౌడ్, మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, మండల పార్టీ ఉపాధ్యక్షులు బండి అశోక్, మదర్ డైరీ డైరెక్టర్ కల్లేపల్లి శ్రీశైలం ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

బహిరంగ సభను జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం



నవతెలంగాణ-తుర్కపల్లి

డిసెంబర్ 15న చౌటుప్పల్‌లో జరిగే సీపీఐ(ఎం) జిల్లా బహిరంగసభను జయప్రదం చేయాలని, నిరంతరం ప్రజాసమస్యలపై ఉద్యమాలు నిర్వహిస్తున్న సీపీఐ(ఎం) పార్టీకి విరాళాలు అందించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం ప్రజలను కోరారు. మండలం వెంకటాపురం గ్రామంలో శుక్రవారం ఇంటింటికి సీపీఐ(ఎం) పార్టీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు పూర్తి చేయాలని, గంధమల్ల ప్రాజెక్ట్ పనులు చేపట్టాలని వివిధ సమస్యలపై జిల్లా సమస్యలపైన పార్టీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాపితంగా నెల రోజులపాటు పాదయాత్ర నిర్వహించి పోరాడిన ఏకైక పార్టీ సిపియం అని తెలియజేశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు వందలాది మందితో రెండు రోజులపాటు వంట వార్పులతో నిద్రలు చేసి ప్రభుత్వాన్ని మేల్కొల్పింది సీపీఐ(ఎం) అని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ మండల నాయకులు కొక్కొండ లింగయ్య గడ్డమీది నరసింహ తలారి మాతయ్య తూటి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.



వలిగొండ: డిసెంబర్ 15,16,17 తేదీల్లో చౌటుప్పల్‌లో జరుగు సీపీఐ(ఎం) జిల్లా మూడవ మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్యలు పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో నిర్వహించిన పార్టీ మండల కమిటీ సమావేశానికి హాజరై వారు మాట్లాడారు. డిసెంబర్ 15న 10 వేల మందితో భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నామని ఈ బహిరంగ సభకు పార్టీ జాతీయ, రాష్ట్ర నాయకత్వం హాజరవుతారని తెలిపారు. ఈ మహాసభల జయప్రదం కోరుతూ ఈనెల 15 నుండి డిసెంబర్ 5వ తేదీ వరకు ఇంటింటి ను జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని ఈ మహాసభల జయప్రదానికి ప్రజలందరూ ఆర్థిక సహకారాలు అందించి విజయవంతం చేయాలని కోరారు. డిసెంబర్ 8వ తేదీన మండల వ్యాప్తంగా బైక్ ర్యాలీ చేపట్టడం జరుగుతుందని పార్టీ కార్యకర్తలు ఈ ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంకు తుర్కపల్లి సురేందర్ అధ్యక్షత వహించగా సమావేశంలో మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, మండల కార్యదర్శివర్గ సభ్యులు మెరుగు వెంకటేశం,కూర శ్రీనివాస్,వాకిటి వెంకటరెడ్డి,కందడి సత్తిరెడ్డి,మండల కమిటీ సభ్యులు గోపాల్, శ్రీశైలం రెడ్డి, కిష్టయ్య, లింగం, సురేష్ పాల్గొన్నారు.



ఆలేరుటౌన్: నిరంతరం ప్రజాసంస్థల పరిష్కారానికి సీపీఐ(ఎం) పని చేస్తుందని ఆ పార్టీ పట్టణ కార్యదర్శి ఎంఏ ఇక్బాల్ అన్నారు. ఆలేరు మండల కేంద్రంలో శుక్రవారం సీపీఐ(ఎం) పట్టణ కమిటీ సమావేశం మొరిగాడి రమేష్ అధ్యక్షతన పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల పక్షాన నిలబడి పోరాటాలు నిర్వహించేది ఎర్రజెండాలని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు పాలకుల దృష్టికి తీసుకురావడంలో కమ్యూనిస్టులు నిరంతరం ముందు ఉంటారని అన్నారు. డిసెంబర్ 15 , 16 , 17 తేదీలలో సీపీఐ(ఎం) జిల్లా మహాసభలు చౌటుప్పల్ పట్టణంలో జరగనున్నాయని విజయవంతం చేయాలని పార్టీ సభ్యులకు పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలను తెలుసుకోవడం ఇంటింటికి సీపీఐ(ఎం) కార్యక్రమం నిర్వహిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఘనగాని మల్లేశం, వడ్డెమాను బాలరాజు ,బొప్పిడి యాదగిరి , చేన్న రాజేష్, జి శాంత, భువనగిరి గణేష్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని లక్కారంలోని 7వ వార్డుకు చెందిన ఏనుగు అనిత-మల్లారెడ్డి కుమార్తె పై చదువుల కోసం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో ఏర్పాటుచేసిన 50వేల రూపాయల చెక్కును శుక్రవారం చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అనితకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్లు కాసర్ల మంజులశ్రీనివాస్‌రెడ్డి, కొయ్యడ సైదులుగౌడ్, సీపీఐ(ఎం) మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ గోపగోని లక్ష్మణ్, నాయకులు బొడిగె బాలకృష్ణగౌడ్, ఆకాశ్‌రెడ్డి పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి పట్టణంలోని 35 వార్డు కి చెందిన ఎండి జహంగీర్ వైద్య ఖర్చుల నిమిత్తం సేమ్ రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకోగా, మంజూరైన 60 వేల రూపాయల గల చెక్కును శుక్రవారం ఆ వార్డు కౌన్సిలర్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల వైద్య ఖర్చులు నిమిత్తం కోసం సీఎం రిలీఫ్ ఫండ్ అందజేస్తుందని, సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిదని అన్నారు.

జనాభా లెక్కల్లోకి తీసుకునేలా చర్యలు



- తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్

నవతెలంగాణ-మోత్కూర్

మండలంలోని పాటిమాట్ల గ్రామానికి చెందిన 98 మాదిగ కుటుంబాలు 2011 సంవత్సరంలో దేశవ్యాప్త జనాభా లెక్కల ప్రకారం జనాభా లెక్కలనుండి వాళ్ళని తీసేయడం జరిగిందని వెంటనే జనాభా లెక్కల్లో తీసుకునేలా చర్యలు తీసుకుంటామని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. శుక్రవారం మోత్కూరు మండలం పాటిమట్ల గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాదిగ కుటుంబాలను వెంటనే లెక్కల్లో చేర్చుకోవాలని కలెక్టర్ తో మాట్లాడడం జరిగిందని అడ్డగూడూరు మండలం డీ రాపాక, కొండంపేట మధ్యలో ఉన్న స్థలంలో 180 ఎకరాల ప్రభుత్వ స్థలంలో ఇండస్ట్రియల్ పార్క్ పెట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం జరిగిందని ఈ ప్రాంత బిడ్డగా ఈ ప్రాంతాన్ని డెవలప్ చేయడానికి చాలామందికి ఉద్యోగ అవకాశాలు రావడానికి వీలుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్విండో చైర్మన్ పేలాపూడి వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం కవిత లక్ష్మీనరసింహారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు, అడ్డగూడూరు మండల అధ్యక్షుడు పోలబోయిన లింగయ్య యాదవ్, కౌన్సిలర్లు నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

విద్యారంగ సమస్కలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు



నవతెలంగాణ-చౌటుప్పల్

విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు అన్నారు. శుక్రవారం పట్టణకేంద్రంలోని అరవిందో జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 6300 కోట్ల రూపాయల స్కాలర్‌షిప్పులు, ఫీజు రీయాంబర్స్ మెంట్ విడుదలచేయాలని డిమాండ్‌చేశారు. గత ప్రభుత్వం మాదిరిగానే ఈ ప్రభుత్వం కూడా విద్యారంగాన్ని విస్మరిస్తుందన్నారు. మూడు సంవత్సరాలుగా ఫీజు రీయాంబర్స్ మెంట్, స్కాలర్‌షిప్పులు రాక విద్యార్థులు అల్లాడిపోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. తెలంగాణలో విద్యార్థుల సమస్యల గోడు వినేది ఎవరని ప్రశ్నించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరారు. లేనిపక్షంలో జిల్లాలో ఎక్కడికక్కడ మంత్రులు, ఎమ్మెల్యేలను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో ఆ సంఘం మండల ఉపాధ్యక్షులు తీగుళ్ల శ్రీనివాస్, నాయకులు శ్రావణ్, అజయ్, నందు, బన్నీ శిరీష, పల్లవి, రాధిక పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలని వినతి



నవతెలంగాణ-మోత్కూర్

మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ. విద్యార్థుల రాజకీయ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎడ్ల నరేష్ శుక్రవారం యాదాద్రి జిల్లా అడిషనల్ కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. కొన్ని కాలనీలలో డ్రైనేజీ కాలువలు లేక ఇబ్బందులు పడుతున్నారని అవసరం ఉన్నచోట కాకుండా ఇష్టానుసారంగా డ్రైనేజీ నిర్మిస్తున్నారని ఆరోపించారు చెరువు కట్టమీద ఉన్నటువంటి తూముని మట్టితో పూర్తిగా మూసివేయడం వల్ల వర్షాకాలంలో వాటర్ ఫ్లోటింగ్ ఎక్కువై ఎస్బిఐ రోడ్డు ప్రాంతమంతా జలమయం అవుతుందని దీన్ని ఇలాగే చూస్తుంటే రేపు మరో విజయవాడ అవుతుందని వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో పాలడుగు సాయి పందుల విగ్నేష్ బుర్ర సాయికుమార్ పాల్గొన్నారు.

అమ్మానాన్నా అనాథాశ్రమంలో వైద్య శిబిరం



నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని అమ్మానాన్నా అనాధాశ్రమంలో శుక్రవారం తంగడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి సీహెచ్.కాటంరాజు అనాధలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనాధలతో మాట్లాడారు. అవసరమైన వారికి వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీచేశారు. శీతాకాలంలో వచ్చే జబ్బులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆశ్రమంలోని అనాధలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ వ్యవస్థాపకులు గట్టు శంకర్, డాక్టర్ శివకుమార్, సౌజన్య, సూపర్‌వైజర్ సత్యనారాయణ, కమలాకర్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, శ్రీనివాస్, పద్మ కళావతి పాల్గొన్నారు.

చేప పిల్లలు పంపిణీ చేయాలని కలెక్టర్‌కు వినతి



నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

జిల్లాలో 2024-25 సంవత్సరానికి గాను చేప పిల్లలు పంపిణీ చేయాలని కోరుతూ శుక్రవారం జిల్లా మత్స్యశాఖ సహకార సంఘాల చైర్మన్ పాశం సంజయ్ బాబు ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావుకు వినతి పత్రం అందజేశారు. చేప పిల్లల సరఫరా కోసం యాదాద్రి భువనగిరి జిల్లాలో టెండర్ వేయడం జరిగిందని, జిల్లాలో మొత్తం ఒక కోటి 50 లక్షల చేప పిల్లలు పంపిణీ కోసం టెండర్ వేశారని తెలిపారు. కేవలం 70 లక్షలకు మాత్రమే టెండర్ ఖరారు చేయడం జరిగిందని అన్నారు. మొత్తం కోటి యాభై లక్షలకుగాను 57 లక్షలు 80 నుంచి 100 ఎంఎం సైజు గల చేప పిల్లలు, 13 లక్షలకు 35 నుంచి 40 ఎం ఎం సైజు గల చేప పిల్లలు మాత్రమే ఖరారు చేయడం జరిగిందని తెలిపారు. మిగతా 87 లక్షలకు 35 నుంచి 48 సైజు గల చేప పిల్లల కోసం కమిషనర్ కార్యాలయానికి నుంచి కేటాయించాలని, జిల్లాలో సుమారు 400 చెరువులలో చేపలు పిల్లలు ఇంతవరకు పంపిణీ చేయలేదన్నారు. చేప పిల్లలను పంపిణీ చేయకపోవడం వలన మత్స్యకారులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని వాపోయారు. మత్స్య కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని, వెంటనే చెప్పు బిల్లులు సరఫరా చేసేలా చూడాలని కోరారు.

వరి, పత్తి కొనుగోలు ప్రక్రియ కొనసాగుతోంది

- వరంగల్ డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్ శాఖ అధికారిని పద్మావతి



నవతెలంగాణ-ఆలేరు టౌన్

వరి, పత్తి కొనుగోళ్ల ప్రక్రియ కొనసాగుతోందని, వరంగల్ డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్ శాఖ అధికారిని, వి పద్మావతి అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా మార్కెటింగ్ అధికారి ఎ సబితతో కలిసి, ఆలేరు వ్యవసాయ మార్కెట్ వద్ద, ఎఫ్‌పిఓల సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న వడ్ల కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఆమె పరిశీలించి మాట్లాడారు. ఇంకా మిగిలి ఉన్న దాన్యం కొనుగోలులో రైతులకు మార్కెట్ అధికారులు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా చూడాలని సూచించారు. మార్కెట్ యార్డు పరిధిలో ఇప్పటివరకు దాదాపు 80 శాతం ధాన్యం కొనుగోలు పూర్తయ్యాయని పేర్కొన్నారు. పత్తి కొనుగోలు మరో 50శాతం వరకు ఉందని చెప్పారు. అనంతరం శారాజిపేట శ్రీనిధి కాటన్ మిల్లునుసందర్శించి, రైతు బిల్లుల, ఇతర వివరాలని, కొనుగోలుదారులైన శ్రీనిధి కాటన్ మిల్ ప్రొప్రైటర్లు శ్రీనివాస్, పవన్, శ్రీరాములుని అడిగి తెలుసుకున్నారు. కాటన్‌కు ప్రభుత్వ మద్దతు ధర 7,521 రూపాయలు అందిస్తుందని నాణ్యత ప్రమాణాలతో పత్తిని రైతులు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ సెక్రెటరీ వి పద్మజ, సహాయ కార్యదర్శి సిఎచ్ దివ్య, సూపర్వైజర్ శ్రీను, వి అంజనేయులు, ఎండి సలీం పాల్గొన్నారు.

నేడు నల్లగొండలో మాదిగల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-భువనగిరి

నేడు నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎన్‌జి కాలేజీ గ్రౌండ్‌లో జరగబోయే మాదిగల ఆత్మీయ సమ్మేళనంలో మాదిగలంత రాజకీయాలకు అతీతంగా పాల్గొని విజయవంతం చేయాలని దళిత ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు బట్టు రామచంద్రయ్య, మాజీ కౌన్సిలర్ నాగరం అంజయ్య, మాజీ మున్సిపల్ చైర్మెన్ బర్రె జహంగీర్ పిలుపునిచ్చారు. శుక్రవారం భువనగిరి రహదారి బంగ్లాలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సమ్మేళనం ద్వారా జాతి ఐక్యతను చాటాలని అందుకు భారీగా తరలిరావాలని కోరారు. ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు చేయాలని, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు విరుద్ధంగా పనిచేస్తున్న ఇద్దరు ఎమ్మెల్యేలను పార్టీ నుండి సస్పెండ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగ, బండారు రవి వర్ధన్ ఈరపక నర్సింహ పడిగల ప్రదీప్, కనుకుంట్ల బాబు, మెంబర్, సిర్పంగా శివలింగం, జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ, నల్ల కృష్ణ, గ్యాస్ చిన్న, సిరిపంగా సుబాష్ పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



నవతెలంగాణ-మర్రిగూడ

మండలంలోని ఎరగండ్లపల్లి గ్రామానికి చెందిన వాస భారతమ్మ 60000,తమ్మడపల్లి గ్రామానికి చెందిన కొట్టం కవిత 60000 లకు మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైనసీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శుక్రవారం కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్ బాధితులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు వీరగోని వెంకటేష్,తమ్మడపల్లి మాజీ సర్పంచ్ కొట్టం మాధవి రమేష్,వీరగోని కృష్ణయ్య,కొట్టం శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృత దేహం లభ్యం



నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్

కృష్ణానదిలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. శుక్రవారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ..జమ్మనకోట సమీపం కృష్ణా నదిలో ఓ మృతదేహం తేలుతున్నట్లు శుక్రవారం ఉదయం 9 గంటలకు సమాచారం అందింది.వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని నది నుంచి బయటకు తీసి పురుషుడిగా గుర్తించారు. అతని వద్ద ఊరు, పేరుకు సంబంధించి ఎలాంటి ఆధారాలు లభించలేదు. మృతుడు ఆనవాలు వయస్సు సుమారు 50 సంత్సరాలు , ఎత్తు 5.4 అడుగులు,నీలిరంగు కలిగి చొక్కా, ఆరంజ్ రంగు బనియన్ ,తెలుపు రంగు పంచె కట్టుకొని ఉన్నాడు.మృతుడి కాళ్ళు నీలం రంగు నైలాన్ తాళ్ళతో కట్టి ఉన్నది.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సాగర్ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వీరబాబు తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు 8712670199 నంబర్కు ఫోన్ చేసి సంప్రదించాలని సూచించారు.

99 శాతం సమగ్ర కుటుంబ సర్వే పూర్తి

- రాష్ట్రంలో నల్లగొండకు రెండవ స్థానం
- సర్వే ఫారంలను భద్రపరిచిన విధానంపై జాతీయ స్థాయిలో
- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠికి అభినందనలు

నవ తెలంగాణ -నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా నల్లగొండ జిల్లాలో మొత్తం 5 లక్షల 3411 ఇండ్లను గుర్తించారు. సర్వే నిర్వహణలో జిల్లా యంత్రాంగం చేసిన కృషితో 99శాతం పూర్తి చేసుకొని రాష్ట్రంలో రెండవ స్థానంలో నల్లగొండ నిలిచిందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పేర్కొన్నారు. మొదటి స్థానంలో అతి తక్కువ మండలాలు ఉన్న ములుగు జిల్లా ఉండగా 33 మండలాలు ఉన్న రాష్ట్రంలో పెద్ద జిల్లా అయినప్పటికీ అధికారుల సమన్వయంతో అగ్రభాగాన నిలిచారు.జిల్లాలో సమగ్ర కుటుంబ సర్వే నిర్వహణకు 3970 ఎన్యుమరేషన్ బ్లాక్ లను ఏర్పాటు చేశామని, ఇందులో గ్రామీణ ప్రాంతంలో 3131, పట్టణ ప్రాంతంలో 839 ఎన్యుమరేషన్ బ్లాక్లు ఏర్పాటు చేశారు. సర్వే కోసం. 3832 మంది ఎన్యుమరేటర్లు,386 మంది సూపర్వైజర్ లను నియమించారు. . రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే చారిత్రక కార్యక్రమామని, భవిష్యత్తులో సమగ్ర కుటుంబ సర్వే ద్వారా సేకరించిన డేటా వివిధ కార్యక్రమాలను సవ్యంగా నిర్వహించేందుకు ఉపయోగపడుతుందని సర్వేఫారంలను మున్సిపాలి స్థాయిలో అయితే మున్సిపల్ కార్యాలయంలో మండల స్థాయిలో మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక ఇనుప పెట్టెలలో భద్రపరుస్తున్నారు.సమగ్ర కుటుంబ సర్వే సమాచారం అంతటిని గోప్యంగా ఉంచడం జరుగుతుందని, ఎవరికి ఈ సమాచారాన్ని ఇవ్వడం జరగదని, అలాగే ప్రశ్నల ద్వారా సేకరించిన వివరాలను జాగ్రత్తగా భద్రపరచడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. మండల, మున్సిపల్ స్థాయిలలో అందుబాటులో ఉన్న సుమారు 2,835 డేటా ఎంట్రీ ఆపరేటర్లను సిద్ధం చేసుకుని ఉన్నారు.

సర్వే ఫారంలను భద్రపరిచిన విధానంపై జాతీయ స్థాయి లోజిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కి అభినందనలు.

ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే ఫారంలను గోప్యంగా అత్యంత భద్రతగా చేసేందుకు గాను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి. ప్రత్యేక వ్యూహంతో మున్సిపల్ స్థాయిలో మున్సిపల్ కార్యాలయంలో మండల స్థాయిలో మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేకంగా సర్వే చేసిన ఫారంలను ఇనుప పెట్టెలో భద్రపరచడంపై జాతీయస్థాయిలో ఆమెకు అభినందనలు అందాయి.

సింగారం పాఠశాలలో డీఈఓ ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ-రాజపేట

మండలంలోని సింగారం ప్రాథమిక ఉన్నత పాఠశాలలను గురువారం జిల్లా విద్యాధికారి సత్యనారాయణ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలోని విద్యార్థులతో తరగతి గదులలో నేరుగా మాట్లాడారు. పాఠ్యాంశాలలో ప్రశ్నలు వేయగా పిల్లలనుంచి సమాధానాలు రావడంతో సంతోషం వ్యక్తం చేశారు. చదవడం రాయడం విషయంలో పరిశీలన చేసి విద్యార్థులను అభినందించారు. పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. వచ్చే ఆదివారం స్కాలర్షిప్ పరీక్ష ఎంపిక కోసం ఎనిమిదవ తరగతి విద్యార్థులు కష్టపడి చదవాలని కోరారు. మూడు ఐదవ తరగతి విద్యార్థులను నేరుగా తరగతి గదిలో మాట్లాడిన జిల్లా విద్యాధికారి పాఠాలు చదవడం అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పడం పట్ల విద్యార్థులను ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం కొనసాగడం, రుచికరంగా ఉండడంతో సంతోషం వ్యక్తం చేశారు. రికార్డులను తనిఖీ చేశారు పరిసరాలను పరిశీలించారు. ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు అన్నపూర్ణ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరిత, రెండు పాఠశాలల ఉపాధ్యాయ బృందం ను జిల్లా విద్యాధికారి ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలకు, విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలు, ప్రోత్సాహకాలు ఈ సందర్భంగా డీఈఓ వివరించారు.

యువత స్వయం ఉపాధిని ఎంచుకోవాలి

- ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్



నవతెలంగాణ -కొండమల్లేపల్లి

యువత చదువుతోపాటు ఉద్యోగాల కోసం పోటీపడుతూ వృథాగా ఉండకుండా ఏదో ఒక స్వయం ఉపాధి పనిని ఎంచుకోవాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని హైదరాబాద్ రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఓ చికెన్ షాప్ సెంటర్ ప్రారంభించి మాట్లాడారు. యువత ఉద్యోగాల కోసం పోటీపడుతూ తమకు తోచిన ఏదో ఒక స్వయం ఉపాధి పనిని ఎంచుకోవడం ద్వారా వారి కుటుంబానికి ఆర్థికంగా బలపడడానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ దూది పాల వేణుధర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సలహాదారుడు పసునూరి యుగంధర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుధాకర్, మాజీ ఎంపీటీసీలు జగన్ నాయక్, ఇస్లావత్ శంకర్ నాయక్, లాలూ నాయక్, రాజు నాయక్, మాజీ సర్పంచ్లు భీమ్ సింగ్, రాములు నాయక్, మాజీ ఉపసర్పంచ్లు గంధం సురేష్, మంగ్య నాయక్, వసుకుల బక్కులయ్య, గుర్రం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

18 మెట్ల ఇత్తడి పడి, అయ్యప్ప విగ్రహం అందజేత



నవతెలంగాణ-మర్రిగూడ

మండలంలోని యర గండ్లపల్లి గ్రామంలో శుక్రవారం అయ్యప్ప స్వాములకు గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువజన నాయకులు పులిమామిడి నర్సిరెడ్డి 38000 రూపాయల తన సొంత ఖర్చులతో 18 మెట్ల ఇత్తడి పడి, ముక్కోటి గంట,అయ్యప్ప విగ్రహం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా నర్సిరెడ్డి మాట్లాడుతూ దైవచింతనతోనే మానసిక ప్రశాంతత ఉంటుందని,దైవ కార్యక్రమాలు చేయడంలో తన ఎప్పుడు ముందుంటానని తెలిపారు.ఈ సందర్భంగా ఇత్తడి పడి, అయ్యప్ప విగ్రహాన్ని అందించిన ఆయనకు అయ్యప్ప స్వాములు శాలువతో సన్మానించారు.

టీఎస్యూటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక





నవతెలంగాణ -కట్టంగూర్

టీఎస్యూటీఎఫ్ నూతన మండల కమిటీని శుక్రవారం నల్గొండలోని యూటీఎఫ్ భవన్లో జరిగిన మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పుట్ట రాములు, ప్రధాన కార్యదర్శిగా దేశపాక కృష్ణ, ఉపాధ్యక్షులుగా యూవీ కనకదుర్గ, పోశం సైదులు, కోశాధికారిగా కొండ్ర నాగలక్ష్మి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మహిళా కమిటీ కన్వీనర్ గా సౌజన్య, ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ గా కక్కిరేణి శ్రీనివాస్, మండల కార్యదర్శులు గా జె. మీనయ్య, పి.మాణిక్యం ఎం. నాగేశ్వరరావు, శైలజ, జగదీష్ లను ఎన్నుకున్నారు. మహాసభలో ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు ఎడ్ల సైదులు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఎన్నికల అధికారులుగా జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ మిట్టపల్లి మురళయ్య సీనియర్ నాయకులు నర్రా సరళ వ్యవహరించారు. సమావేశంలో కే.బద్రీ నారాయణ,పి. వెంకటరమణ రాజశేఖర్ రెడ్డి, ఆంజనేయులు ఉన్నారు. సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు రాములు, కృష్ణ లు మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు తమ వంతు కృషి చేస్తామని చెప్పారు.

అయ్యప్ప పడి పూజలో .. ఎమ్మెల్యే వేముల



నవతెలంగాణ- చిట్యాల

మండలంలోని పెద్దకాపర్తి గ్రామానికి చెందిన ఎర్పుల నర్సింహ స్వగృహంలో శుక్రవారం నిర్వహించిన అయ్యప్ప స్వామి మహాపడి పూజ కార్యక్రమంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ కాటం వెంకటేశం .తదితరులు ఉన్నారు.

యూటీఎఫ్ అధ్యక్ష కార్యదర్శులుగా శ్రీను, సతీష్





నవతెలంగాణ -దేవరకొండ

దేవరకొండ మండల యూటీఎఫ్ అధ్యక్షులుగా పాతులావత్ శ్రీను ప్రధాన కార్యదర్శిగా అంకూరి సతీష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం స్థానిక గాంధీనగర్ పాఠశాలలో అంకూరి సతీష్ అధ్యక్షతన జరిగిన దేవరకొండ మండల మహాసభ లో పెండింగ్ డీఏ లను విడుదల చేయాలని, పీఆర్సీని అమలు చేయాలని పలువురు సీనియర్ ఉపాధ్యాయులు డిమాండ్ చేశారు. అనంతరం దేవరకొండ మండల శాఖ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పాతులావత్ శ్రీను, ప్రధాన కార్యదర్శిగా అంకూరి సతీష్, ఉపాధ్యక్షులుగా ప్రతాప్ రెడ్డి, భార్గవి, కోశాధికారిగా పి. శేఖర్ , కన్వీనర్ గా ప్రశాంత్, ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ గా కె. రవీందర్, మండల కార్యదర్శిగా అంజయ్య ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సాంస్కృతిక కమిటీ కన్వీనర్ నల్ల నరసింహ, జిల్లా కార్యదర్శులు మూడవత్ తావుర్య నాయక్ , విజయలక్ష్మి, సీనియర్ ఉపాధ్యాయులు కే. నిమ్మా లాల్ , గంటెల వెంకట్, మోతిలాల్, రాజ్యం, ప్రేమయ్య, సర్దార్ సింగ్, పి. గోవర్ధన్ రావు, పుట్ట సతీష్, లక్ష్మణ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-రామన్నపేట

రోజురోజుకు సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయని, అపరిచిత ఫోన్ కాల్స్ పట్ల అందరూ అప్రమత్తంగా వ్యవహరించాలని స్థానిక ఎస్ఐ సురేందర్ సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో విద్యార్థిని, విద్యార్థులకు, ప్రయాణికులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరకాలు చేసే ఫోన్ కాల్స్ కాకుండా మన చుట్టూ జరిగే అనేక నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎవరైనా ఇబ్బంది కలిగించిన, అసభ్యంగా ప్రవర్తించిన 100 నెంబర్ కు కాల్ చేసి చెప్పాలని ఆయన తెలిపారు. మన వీధుల్లో మన గ్రామాలలో ఎవరైనా అనుమానాస్పదంగా కొత్త వ్యక్తులు కనిపిస్తే సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది సత్యనారాయణ, సైదులు ఉన్నారు.

నేడు మాదిగ ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-చౌటుప్పల్

నేడు నల్లగొండలోని ఎన్జీ కళాశాలలో నిర్వహించనున్న మాదిగ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని చౌటుప్పల్ అంబేద్కర్ ట్రస్టు చైర్మన్ బోయ రామచందర్ పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణకేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పును వెంటనే అమలుచేయాలని డిమాండ్చేస్తూ మాదిగల ఆత్మీయసమ్మేళనాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. మాదిగలు అధిక సంఖ్యలో పాల్గొని ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎంఆర్పీఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి బోయ లింగస్వామి, నాయకులు బోయ దేవేందర్, ఊదరి వెంకటేశ్మహాజన్, పస్తం గంగరాములు, ఆరుట్ల లింగస్వామి, బోయ గణేశ్, తూర్పింటి రవి, సుక్క అర్జున్, దొనకొండ కృష్ణ, ఊదరి నర్సింహా, గ్యార సుధాకర్ పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

- జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల



నవతెలంగాణ- నకిరేకల్

డిసెంబర్ 2, 3, 4 తేదీలలో మిర్యాలగూడ పట్టణంలో జరిగే సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల కోరారు. శుక్రవారం స్థానిక నర్ర రాఘవరెడ్డి భవనంలో ఆ పార్టీ జిల్లా మహాసభల కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ మహాసభలో జిల్లాలోని ప్రజా సమస్యలపై చర్చించి భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ రూపొందించుకోనున్నట్టు తెలిపారు. కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల సమస్యలను గాలికి వదిలి చోద్యం చూస్తుందన్నారు. రోజురోజుకు పెరుగుతున్న నిత్యవసర ధరలను అదుపు చేయడంలో కేంద్ర ప్రభుత్వం ఘోరంగా విఫలం చెందిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తుందని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతు రుణమాఫీ పూర్తిగా అమలు చేసి రైతు భరోసా ను రైతుల ఖాతాలలో జమ చేయాలని డిమాండ్ చేశారు. ఐకెపి కేంద్రంలో ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి సకాలంలో రైతులకు బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ కార్యదర్శి ఒంటెపాక వెంకటేశ్వర్లు, నాయకులు బహు రోజు ఇందిర, సిహెచ్ నాగమణి, ఒంటెపాక కృష్ణ, సరికొండ శివ, పాల్వాయి నరసింహ, ఆదిమల్ల ప్రవీణ్ పాల్గొన్నారు.

నల్లగొండను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తా



- ప్రతి ఎకరాకూ సాగునీరందించేందుకు కృషి చేస్తా
- రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి
- నల్లగొండ ఎన్.జీ కాలేజీ లో ఘనంగా ప్రజా విజయోత్సవాలు

నవతెలంగాణ -నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

నల్లగొండ పట్టణంలోని లతీఫ్స గుట్ట, బ్రహ్మంగారి గుట్టకు పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని రోడ్డు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా పాలన సంవత్సర కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజా విజయోత్సవాలను శుక్రవారం నలగొండ పట్టణంలోని నాగార్జున డిగ్రీ కళాశాల ఆవరణలో ఘనంగా జరిగాయి. ప్రజాపాలన విజోత్సవ కార్యక్రమాలను రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆధ్వర్యంలో తెలంగాణ కళా ప్రదర్శనలతో కళాకారులు ఆకట్టుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.ప్రజా ప్రతినిధులు, అధికారుల సహకారంతో నల్గొండ జిల్లాలోని ప్రతి ఎకరాకు సాగునీరందించేందుకు కృషి చేస్తానని చెప్పారు. మూసీనది వల్ల అనేక రోగాలు వస్తున్నాయని, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రమాదకరమైన నది మూసీ అని అన్నారు .అలాంటి మూసీ నదిని ప్రక్షాళన చేసేందుకు తమ ప్రభుత్వం చర్యలు తీసుకున్నదని తెలిపారు. జిల్లా మంత్రులు, ఎంపీలు, శాసనసభ్యుల సహకారంతో ఎస్ఎల్బీసీని శివన్న గూడెం, ధర్మారెడ్డి, పిల్లాయిపల్లి వంటి అన్ని కాలువల నిర్మాణాలను పూర్తి చేసి ప్రతి గ్రామానికి ప్రతి ఎకరాకూ సాగునీరు అందిస్తామన్నారు. రాష్ట్రంలోని ప్రతి గ్రామానికి డాంబర్ రోడ్లు వేసే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారని మంత్రి తెలిపారు .400 కోట్ల రూపాయలతో నల్గొండ మున్సిపాలిటీలో పనులు నడుస్తున్నాయని, వచ్చే వేసవి నాటికి ప్రతిరోజు ఇంటింటికి నీళ్ల ఇచ్చే కార్యక్రమం చేపడతామన్నారు. నిరుద్యోగులకు నైపుణ్య అభివృద్ధి సంస్థను ఏర్పాటు చేస్తున్నామని వారికి ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. వచ్చే నెలలో మహిళలకు టైలరింగ్, కంప్యూటర్ శిక్షణ ఇచ్చే కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇస్తామని, ప్రతి నియోజకవర్గంలో 200 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ హాస్టల్సుఏర్పాటు చేస్తున్నామని, అందులోనే అన్ని వసతులు కల్పించనున్నామని తెలిపారు. నల్గొండ పార్లమెంట్ సభ్యులు కందూరు రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ తమ ప్రభుత్వం ప్రజలకు ఆరూ గ్యారంటీలను అమలు చేస్తున్నదని,పేద ప్రజల మేలుకోసం పని చేయడం సంతోషంగా ఉందన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి పనిని చేస్తామని, ఎస్ ఎల్ బి సి పూర్తి చేస్తామని ,ప్రజలకు ఇచ్చిన అన్ని వాగ్దానాలను నెరవేర్చేందుకు కృషి చేస్తామన్నారు. నకిరేకల్ శాసనసభ్యులు వీరముల వీరేశం మాట్లాడుతూ నల్గొండ జిల్లాను సస్యశ్యామలం చేసేందుకు రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేస్తున్న కృషి మరువ లేనిదన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, రాష్ట్ర సంగీత నాటక అకాడమీ చైర్పర్సన్ ఆలేఖ్య పుంజల, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి ,వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ ,డిసిసిబి అధ్యక్షులు, జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్, అదనపు కలెక్టర్ శ్రీనివాస్,డిఆర్ఓ అమరేందర్ ,ఆర్డిఓ అశోక్ రెడ్డి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల సమస్యలపై డిసెంబర్ 9వరకు ఉద్యమాలు



- ఎన్పీఆర్డీ జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

వికలాంగుల పెన్షన్ రూ.6 వేలకు పెంచాలని, పెండింగ్లో ఉన్న ఆసరా పెన్షన్స్ మంజూరు చేయాలని, నవంబర్ 20 నుండి డిసెంబర్ 9 వరకు రాష్ట్ర వ్యాప్తంగా దశల వారీగా ఉద్యమాలు చేస్తామని, డిసెంబర్ 25న కలెక్టరేట్ కార్యాలయాల ముందు ముట్టడి నిర్వహిస్తుమని ఎన్పీఆర్డీ జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ తెలిపారు. శుక్రవారం చౌటుప్పల్ మండలం జైకేసారం పెద్ద కొండూరు గ్రామాలలో గ్రామ పంచాయతీ కార్యదర్శిలకు వినతి పత్రాలు అందజేసి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరకాలం కావస్తున్నా.. వికలాంగులకు ఇచ్చిన హామీలు ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. పెన్షన్ పెంపు కోసం 44 లక్షల మంది ఆసరా లబ్దిదారులు, కొత్త పెన్షన్స్ మంజూరు కోసం 24.85 లక్షల మంది ఎదురుచూస్తున్నారని అన్నారు. ఉద్యోగ నియామకాల్లో శరీరక వికలాంగుల రోస్టర్ విధానాన్ని 10 లోపు తగ్గించాలని డిమాండ్ చేశారు. తీవ్ర వైకల్యం కలిగిన వికలాంగులకు 25,000 ప్రత్యేక అలవెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. నవంబర్ 25 న కలెక్టర్ కార్యాలయల ముట్టడి, జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్పిఆర్డి చౌటుప్పల్ మండల కార్యదర్శి రాగిరి యాదయ్య చౌటుప్పల్ మండల అధ్యక్షులు సంజీవ శంకర్ జై కేసారం గ్రామ అధ్యక్షురాలు తూర్పుంటి శంకరమ్మ, ముప్పిడి చంద్రమ్మ రుద్రబోని రాములు, బొంతుల యాదయ్య,బర్మా బిక్షపతి, తూర్పుంటి నవ్య,నవీన్ పెద్ద కొండూరు గ్రామ కార్యదర్శి కొలబోయిన శేఖర్, సంజీవ నరసింహ, ముప్పిడి యాదయ్య, ముప్పిడి సత్తమ్మ, పాపిరెడ్డి,జంపాల సత్తిరెడ్డి పాల్గొన్నారు.

దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి



నవ తెలంగాణ-భూదాన్ పోచంపల్లి

యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలం పిల్లాయిపల్లి గ్రామంలో నిరుపేద గిరిజన ఎరుకల కుటుంబం పై జరిగిన దాడిని గాయపరిచిన వారిని వెంటనే అరెస్టు చేయాలి వారి పైన జరిగిన దాడికి ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలి తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కుతాడి సురేష్ డిమాండ్ చేశారు శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పిల్లాయిపల్లి గ్రామంలో గత 26 సంవత్సరాల నుండి గిరిజన ఎరుకల కుటుంబానికి చెందిన కుతాటి ప్రేమలత యాదగిరి కుటుంబం పూర్తి గుడిసె వేసుకొని జీవనం కొనసాగిస్తున్నారు ఈ నెల మంగళవారం అదే గ్రామానికి చెందిన అగ్రవర్ణానికి చెందిన పదిమంది వ్యక్తులు అనగా గుడిసె భూషణ్,పేరుమండ్ల ధనమ్రై,కట్ట భూపాల్ రెడ్డి, బతుక బిక్షపతి,కట్ట మధుసూదన్ రెడ్డి, మందారపు విక్రమ్, తోట బాబు ,మందార దర్శన్ ,మందారపు పెద్ద నరసింహ ,బి రెడ్డి రమణారెడ్డి,వారు జెసిపి తో ఆ యొక్క పూరి గుడిసెను తొలగించడం జరిగింది,వారిపైన భూదన పోచంపల్లి పోలీసుస్టేషన్ లో పిటిషన్ ఈవడం జరిగింది,మళ్ళీ ఈరోజు అదే పదిమంది తిరిగి మళ్ళీ జెసిబి తో కూలి పై ఉన్న గుడిసెను పూర్తిగా జెసిబి తో తొలగించడం జరిగింది.కావున వారిని వెంటనే అరెస్టు చేసి రిమాండ్ చేయాల్సిందిగా తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం డిమాండ్ ఈ కార్యక్రమంలో స్థానిక పోచంపల్లి కౌన్సిలర్ దేవరాయ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు కుతటి భాస్కర్, పోచంపల్లి మాజీ మండల అధ్యక్షుడు దేవరాయ నరసింహ,యాదగిరిగుట్ట ఎరుకల సంఘం నాయకులు అంగడి ఈదయ్య,కూతాటి మహేష్ ,కుతాటి యాదగిరి, అబ్దుల్లాపూర్మెట్ మండల సంఘం నాయకులు శ్రీనివాస్, కుతాటీ సంతోష్,కావాడి ఉదయ్ తదితరులు పాల్గొన్నారు

మురికి కూపంగా ఎమ్మార్సీ కార్యాలయ ప్రాంగణం



నవతెలంగాణ-రామన్నపేట

మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో ఉన్న ఎంఆర్సి, భవిత భవన కార్యాలయాల ప్రాంగణమంతా చెత్తాచెదారంతో మురుగునీరు పారుతూ మురికి కూపంగా మారిందనడంలో ఎలాంటి సందేహం లేదు. కిటికీలన్నీ మూసుకొని మనకెందుకులే కొద్దిసేపు కూర్చుని మన పని మనం చేసుకుని వెళ్లిపోతే సరిపోతుందిలే అన్నట్టుగా అధికారుల తీరు ఉన్నట్లుగా కనిపిస్తుంది. కార్యాలయాల ప్రాంగణం వెంట ఉన్న షాపింగ్ కాంప్లెక్స్లో కింద దుకాణాలు ఉండగా పైన నివాస గృహాలు ఉన్నాయి. షాపింగ్ వారు కార్యాలయ ప్రాంగణంలోకి చెత్తాచెదారాన్ని వేస్తుండగా, నివాస గృహాల మురుగునీరు కార్యాలయ ప్రాంగణంలోకి వదులుతుండడంతో కార్యాలయాల ప్రాంగణమంతా మురికి కోపంగా మారి, పరిసరాలని కంపు కొడుతున్నాయి. ఆ కాంప్లెక్స్ వారికి మురుగునీరు వదలొద్దని చెత్త వేయొద్దని చెప్పే ధైర్యం, సాహసం ఏ అధికారికి లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. షాపింగ్ కాంప్లెక్స్ ముందు నుండి ఇటీవల పెద్ద మురికి కాల్వ నిర్మించిన మురుగునీరు అందులోనికి కాకుండా కార్యాలయాల ప్రాంగణానికి వదలడం విడ్డూరం, కనీసం సామాజిక స్పృహతో వ్యవహరించకపోవడం బాధాకరమని చెప్పక తప్పదనిపిస్తుంది. ఇప్పటికైనా అధికారులు కానీ, చెత్త, చదారాన్ని, మురికినీరును వదిలేవారు కానీ బాధ్యతగా వ్యవహరించి పరిసరాలను పరిశుభ్రపరుస్తారని ఆశిద్దాం.

సీపీఐ ఆవిర్భావ దినోత్సవంను జయప్రదం చేయండి

- జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం



నవతెలంగాణ- మునుగోడు

సీపీఐ 100 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవంను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కష్టజీవుల పక్షాన కార్మిక, రైతాంగ హక్కుల కోసం నిరంతరం పోరాట నిర్వహిస్తూ ఆర్థిక అసమానతలు లేని సోషలిస్టు సమాజం కోసం అనేక త్యాగాలతో నిర్మితమైనదని , ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా డిసెంబర్ 30 న తెలంగాణ రాష్ట్ర ప్రారంభ సభను నలగొండ జిల్లా కేంద్రంలో నిర్వహించే ఈ బహిరంగ సభని జయప్రదం చేయాలని కోరారు. కేంద్రంలో బిజెపి నిరంకుశ కార్పొరేటు వర్గాలకు మేలు చేసే విధంగా పరిపాలన చేస్తూ నిరుద్యోగం పేదరికం పెంచి పోషిస్తుందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేయాలని రైతుల రుణమాఫీ పూర్తిగా అమలు కాలేదని , రైతు భరోసా వెంటనే అమలు చేయాలని కోరారు. సురిగి చలపతి అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో ఆ పార్టీ మండల కార్యదర్శి చాపల శీను , రామచంద్రం, బిలాలు, పాండు ,బండమీది యాదయ్య , కాగితం ఎంకన్న , గోసుకొండ లింగయ్య , దయాకరు, కైలాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్రను జయప్రదం చేయాలి

- తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జానకి రెడ్డి



నవ తెలంగాణ- నాగర్జునసాగర్

ఈనెల 27, 28 తేదీల్లో కరీంనగర్ నుండి వేములవాడ వరకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించే పాదయాత్రను జయప్రదం చేయాలని ఆ ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జానకి రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం నాగార్జునసాగర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ నల్లగొండ జిల్లా నుండి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాదయాత్రకు అధిక సంఖ్యలో పాల్గొలన్నారు .రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చినటువంటి హామీలలో భాగంగా ఉద్యమకారులకు 250 గజాలుఇంటి స్థలంతో పాటు రూ.25 వేల పెన్షన్, బస్సు పాసు, ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు, హెల్త్ కార్డు సదుపాయాలను వెంటనే అమలుపరచాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు హీరే కార్ రమేష్ జి, కంచర్ల సుధీర్ కుమార్, గుజ్జుల కొండలు, సిరికొండ మధు ,పందిళ్ళ సత్యనారాయణ ,పాక శివ నాగులు, చంద్రమౌళి నాయక్ పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయులు పై సస్పెన్షన్ ఎత్తివేయాలి

నవతెలంగాణ- కొండమల్లేపల్లి

నారాయణపేట జిల్లా మాగనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులపై సస్పెన్షన్ వెంటనే ఎత్తివేయాలని టిపియూఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కట్టబోయిన శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం సమయంలో ఉపాధ్యాయులతో కలిసి నల్ల బ్యాడ్జిలను ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాగనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న మధ్యాహ్నం భోజనం తిని17 మంది విద్యార్థులు అస్వస్థకు గురయ్యారని ఈ సంఘటనపై అధికారులు జిల్లా విద్యాశాఖ అధికారిని,పాఠశాల ప్రధానోపాధ్యాయులను సస్పెన్షన్ చేయడం బాధాకరమని అన్నారు. పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనానికి సరిపడా నిధులు కేటాయించకుండా బాధ్యులుగా చేయడం సరికాదని వెంటనే సంబంధిత అధికారులు ప్రధానోపాధ్యాయులపై సస్పెన్షన్ ఎత్తివేసి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్ నాగేశ్వరరావు నాయక్, తపస్, మండల అధ్యక్షులు కే సైదులు, ప్రధాన కార్యదర్శి బి. అంజయ్య, జనార్దన్ రెడ్డి, సరస్వతి, శ్రీధర్, శ్రీను నాయక్, బాబు, యాదయ్య మధు, నరేందర్, శోభారాణి, శ్రీదేవి, రాధిక, నీరజ, అనురాధ, పద్మ ప్రియ, గీతాంజలి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
శనివారం | నవంబర్ 23, 2024 | www.navatelangana.com

ఎస్సీ, ఎస్టీ హాస్టల్లో కలెక్టర్ తనిఖీ

నవతెలంగాణ-భువనగిరి



భువనగిరి పట్టణంలోని తారకరామ్ నగర్ ఎస్సీ, ఎస్టి హాస్టల్ ను యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సన్న బియ్యం లో నాణ్యత లేక పోవడంతో అన్నం లద్దుగా ఉందని, ఏజెన్సీపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పునరావృతం కాకుండా చూడాలన్నారు.పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. నాణ్యమైన భోజనం అందించకపోతే చర్యలు తప్పవని హాస్టల్ వార్డెన్ హెచ్చరించారు.

పద్మశాలీలను బీసీ ఏ గ్రూపులో చేర్చాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

పద్మశాలీలను బీసీ ఏ గ్రూపులో చేర్చాలని సామాజికవేత్త మారం శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శుక్రవారం అయిన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్‌కి పద్మశాలీల సమస్యలను వివరించినట్లు తెలిపారు. పద్మశాలీలు తాము పుట్టుకతోనే బట్టలు నేస్తూ జీవనం సాగించేవారేనని ప్రస్తుతం ఆ వృత్తి తగ్గిపోవడంతో కష్టకాలంలో నెట్టుకొస్తున్నారన్నారు. తెలుగు రాష్ట్రాల్లో పద్మశాలీల కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. కుటుంబ పోషణ భారంగా మారిందని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడం లేదని చెప్పారు. పద్మశాలీలను బీసీ ఏ గ్రూపులో చేర్చడం ద్వారా ఉద్యోగావకాశాలు, సంక్షేమ పథకాలు అందించే అవకాశముందన్నారు. ఇతర వృత్తులు చేసుకునే వారికి సబ్సిడీ రుణాలు అందించాలని కోరారు.

2న సీపీఐ(ఎం) బహిరంగ సభను జయప్రదం చేయండి

- జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు పాలడుగు ప్రభావతి



నవతెలంగాణ -క్లాక్‌టవర్

సీపీఐ(ఎం) 21వ జిల్లా మహాసభలు సందర్భంగా డిసెంబర్ 2న మిర్యాలగూడ లో జరిగే బహిరంగ సభకు వేలాదిగా ప్రజలు తరలివచ్చి జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు ప్రభావతి పిలుపు నిచ్చారు. శుక్రవారం కనగల్ మండల కేంద్రంలో జిల్లా మహాసభల కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక విధానాలను నికరంగా నిలబడి పోరాడేది కమ్యూనిస్టులేనని అన్నారు. ప్రజల అభివృద్ధి ఏజెండా పక్కకు పోయి పెట్టుబడిదారులు దోపిడీదారులకు అనుకూలమైన విధానాలు తీసుకొని దేశాన్ని దివాలా తీస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు పోరాడాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ప్రభుత్వం పై విశ్వాసం సన్నగిల్లకముందే ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కోరారు. అభివృద్ధి పూర్తిగా కుంటుబడిందని సంక్షేమానికి సంబంధించిన నిధులు విడుదల కావడం లేదని అన్నారు.రైతులు పండించిన వరి పత్తి వెంటనే కొనుగోలు చేసి డబ్బులు రైతులు ఖాతాలో వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి కానుగు లింగస్వామి, మండల కమిటీ సభ్యులు కందుల సైదులు, చీదేటి బ్రహ్మానందరెడ్డి, సుల్తానా, సవేముల సాయమ్మ, వెంకన్న, మల్లయ్య పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి

నవతెలంగాణ-మోత్కూర్



ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీల పథకాలను వెంటనే అమలు చెయ్యాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.శుక్రవారం మోత్కూర్ లో ఇంటింటికి సిపిఎం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. ప్రజల అభివృద్ధి సంక్షేమాలను పక్కకు పెట్టి, పెట్టుబడి దారులకు, దోపిడీ దారులకు, అనుకూల విధానాలు తీసుకొచ్చి దేశాన్ని దివాలా తీస్తున్న, కేంద్ర ప్రభుత్వ విదానాలకు వ్యతిరేకంగా పోరాడాలని ప్రజలకు పిలుపు నిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీని వెంటనే అమలు చెయ్యాలని, ప్రజలకు ప్రభుత్వం పై విశ్వాసం సన్నగిల్లక ముందే ఇచ్చిన హామీలు అమలు చెయ్యాలని డిమాండ్ చేసారు. రైతు రుణ మాఫీ పూర్తి స్థాయిలో అమలు చేసి, రైతు భరోసా అందించాలని కోరారు. రైతులు పండించిన వరి, పత్తి పంటలను ప్రభుత్వం వెంటనే కొనుగోళ్లు చేసి, రైతుల ఖాతల్లో డబ్బులు జమ చేయ్యాలని కోరారుఈ కార్యక్రమం లో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, పట్టణ కార్యదర్శి రాచకొండ రాములమ్మ, మెతుకు అంజయ్య, పులిపలుపుల మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

నల్గొండ మాస్టర్ ప్లాన్ ఆమోదించి అభివృద్ధికి నిధులు కేటాయించాలి

- సీపీఐ(ఎం) డిమాండ్

నవతెలంగాణ -క్లాక్‌టవర్



నల్లగొండ మాస్టర్ ప్లాన్ 38 సంవత్సరాల క్రితం రూపొందించిందని, దానిని మార్పులు చేస్తూ నలగొండ నూతన మాస్టర్ ప్లాన్ ఆమోదించి అభివృద్ధికి నిధులు పెంచే విధంగా ముఖ్యమంత్రి చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య కోరారు . శుక్రవారం సీపీఐ(ఎం) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సుందరయ్య భవన్ లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 1987లో జీవో నెంబర్ 594 ద్వారా ఆమోదించిన మాస్టర్ ప్లాన్ ద్వారానే నేటికి నల్లగొండకు అభివృద్ధి నిధులు కేటాయింపబడుతున్నాయన్నారు. 2014లో మాస్టర్ ప్లాన్ లో రెసిడెన్షియల్ జోన్, కమర్షియల్ జోన్, ఇండస్ట్రియల్ జోన్, పబ్లిక్, సెమీ పబ్లిక్, సెమి రెసిడెన్షియల్ సెమీ కమర్షియల్ జోన్, అర్బన్ బేసిడ్ (పట్టణ శివారు ప్రాంతాల) జోన్ లాగా విభజించి నలగొండ మాస్టర్ ప్లాన్ బ్లూప్రింట్ విడుదల చేశారని గుర్తు చేశారు. వాటిపై అనేక అభ్యంతరాలు ప్రజలు దరఖాస్తు రూపంలో ఇచ్చారని వాటిని సమీక్షించి మార్పులు చేస్తూ పూర్తిస్థాయి మాస్టర్ ప్లాన్ ప్రవేశపెట్టాల్సిన నలగొండ మున్సిపల్ పాలకవర్గం 10 సంవత్సరాలుగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు విఫలమయ్యాయని అన్నారు. ఈ నెల 28న నలగొండ పట్టణానికి ముఖ్యమంత్రి రాక సందర్భంగా వెంటనే జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని అభ్యంతరాలను సమీక్షించి మాస్టర్ ప్లాన్ ఆమోదింపజేసి అందుకు అనుగుణంగా నిధులు పెంచడానికి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. మాస్టర్ ప్లాన్ ఉండడం ద్వారా 33 ఫీట్ల రోడ్లు, 150 ఫీట్ల రోడ్లు ఉంటాయని, కొత్తగా వస్తున్న వెంచర్లలో 10 శాతం భూమిని మున్సిపాలిటీకి రిజిస్ట్రేషన్ చేస్తూ వినోదం ఇతర అవసరాలకు పార్కుల అభివృద్ధి, అమృత స్కీం ద్వారా మంచినీటి పైప్ లైన్లు, వాటర్ ట్యాంకుల నిర్మాణానికి కేంద్రం నుండి వస్తున్న నిధులు మరిన్ని పెరిగే అవకాశం ఉందని గుర్తు చేశారు. గత మాస్టర్ ప్లాన్ లో ఉన్న ఇండస్ట్రియల్ గ్రీన్ జోన్లలో ప్రస్తుతం అనేకమంది ఇండ్లు నిర్మించుకొని రెసిడెన్షియల్ ప్రాంతంగా మారిపోయిందని అన్నారు. ఇల్లు నిర్మించుకునే వారు పర్మిషన్ కోసం మున్సిపాలిటీ దరఖాస్తు పెట్టుకోగా అనుమతి ఇవ్వకపోయినా ఇండ్లు నిర్మించుకున్నారని దాని ద్వారా మున్సిపాలిటీ ద్వారా పర్మిషన్ , ఇంటి టాక్స్ ఆదాయం కోల్పోతుందని, కేంద్ర ప్రభుత్వం ద్వారా వస్తున్న స్కీములు అమృత్యులాంటి ఇతర అనేక స్కీములు మాస్టర్ లేకుంటే వెనక్కి పోయే ప్రమాదం ఉందని తెలిపారు. వెంటనే స్థానిక ఎమ్మెల్యే రోడ్డు భవనాల శాఖ మంత్రిగా ఉన్న కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్లగొండ పట్టణ అభివృద్ధికి కావలసిన ప్రధానమైన నల్గొండ మాస్టర్ ప్లాన్ ఆమోదానికి ఉన్న ఆటంకాలను సమీక్షించి వెంటనే ఆమోదింప చేయడానికి కావలసిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు తుమ్మల పద్మ మాజీ కౌన్సిలర్ అవుట రవీందర్ ,పట్టణ కమిటీ సభ్యులు కుంభం కృష్ణారెడ్డి, అద్దంకి నరసింహ, దండెంపల్లి సరోజ, గాదె నరసింహ, భూతం అరుణ, మారగోని నగేష్, గుండాల నరేష్, నలివోజు సైదాచారి, కోట్ల అశోక్ రెడ్డి, గంజి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాద రక్షణ చట్టాన్ని ఏర్పాటు చేయాలి

- ఐలు జిల్లా అధ్యక్షుడు మామిడి వెంకట్ రెడ్డి

నవతెలంగాణ-భువనగిరి



దేశవ్యాప్తంగా న్యాయవాదులపై దాడులు పెరిగిపోతున్నాయని వెంటనే దాడులను అరికట్టాలంటే న్యాయవాద రక్షణ చట్టాన్ని ఏర్పాటు చేయాలని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) జిల్లా అధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం భువనగిరిలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ, న్యాయవాదులపై దాడులు చేసిన వారిని కఠినంగా శిక్షించే విధంగా కఠిన చట్టాలను తీసుకురావాలని కోరారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో కొత్తగా ఏర్పాటైన కోర్టులలో ఈ కోర్టు యాప్‌ను ఏర్పాటు చేయాలని ఖాళీగా ఉన్న ఆఫీసర్ నియమించాలని వారు కోరారు. కొత్తగా న్యాయవాద వృత్తిలో వచ్చిన జూనియర్ న్యాయవాదులకు చేసుకున్న న్యాయవాదులకు రూ.5వేలు స్టైఫండ్ ఇవ్వాలన్నారు. మహిళా న్యాయవాదులకు ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఐలూరు జిల్లా సహాయ కార్యదర్శి బోల్లెపల్లి కుమార్, సీనియర్ న్యాయవాది బొమ్మ వెంకటేష్, కోశాధికారి బొడ్డు కిషన్, యాదాసు యాదయ్య, ముద్దసాని చంద్రశేఖర్ రెడ్డి, నరహరి పాల్గొన్నారు.

నేరుగా వరి వచ్చే పద్ధతిపై అవగాహన కల్పించాలి

నవతెలంగాణ- త్రిపురారం



తక్కువ నీటి సాంద్రతతో ఎక్కువ దిగుబడి నివ్వడంతో పాటు కూలీల కొలతలు అధిగమించి నేరుగా వరి విచ్చే పద్ధతులపై రైతుల్లో అవగాహన కల్పించాలని వరి పరిశోధనా స్థానం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ పద్మావతి అన్నారు. హైదరాబాదులోని రాజేంద్రనగర్ కేంద్రంగా పనిచేసే భారతీయ వరి పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారుల బృందం స్థానిక కంప సాగర్ కృషి విజ్ఞాన కేంద్రం ను శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం పరిధిలో జిల్లాలో వరి పరిశోధన స్థానం,భారతీయ స్టేట్ బ్యాంక్ సంయుక్త ఆధ్వర్యంలో అమలవుతున్న నేరుగా వరి విత్తే పద్ధతి ద్వారా సాగవుతున్న వరి పంటలను మండలంలోని నీలాయిగూడెం, సత్యనారాయణపురం గ్రామాలలోని రైతుల పంట పొలాలు సందర్శించి వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ పద్ధతి వల్ల వారికి కలిగిన ప్రయోజనాలు, అధునాతనమైన శాస్త్ర సాంకేతికతతో పాటు స్థానిక కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు అందిస్తున్న శిక్షణ, పంట సాగులో మెలకువలు, సూచనలు సలహాలను తమకు ఎంత ఉపయుక్తంగా ఉంటుందని రైతులు కంచి సోమయ్య, రాగం మల్లయ్య, ప్రసాద్ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ ఫౌండేషన్ అసిస్టెంట్ మేనేజర్ అర్పిత, కేవీకే కార్యక్రమాల సమన్వయకర్త డాక్టర్ శ్రీనివాసరావు, శాస్త్రవేత్తలు చంద్రశేఖర్, శ్రీనివాస్,అజయ్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

డీఈఓ బిక్షపతితో ప్రాణభయం ఉంది

- నాకు జరిగిన అన్యాయంపై నిలదీస్తే నాపై కేసుల
- విషయంపై ఎస్పీని కలుస్తా
- మీడియా సమావేశంలో డీఈవో బిక్షపతి భార్య మాధవి



నవతెలంగాణ-క్లాక్‌టవర్

డీఈవో బిక్షపతితో తనకు ప్రాణం భయం ఉందని ఆయన మొదటి భార్య మాధవి ఆరోపించారు. శుక్రవారం నల్లగొండ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. 14 ఏళ్ల క్రితం తనను వివాహం చేసుకున్న బిక్షపతి విడాకుల కేసు కోర్టులో ఉండగానే మరో మహిళను వివాహం చేసుకున్నాడని ఆలోచించారు. తనకు జరిగిన అన్యాయంపై డీఈఓ బిక్షపతిని ప్రశ్నించేందుకు వచ్చిన తనపై పోలీసులు కేసును ఎలా నమోదు చేస్తారని ప్రశ్నించారు. జరిగిన అన్యాయంపై తాను చేసిన ఫిర్యాదు పై పోలీసులు కేసు నమోదు చేయకుండా నిర్లక్ష్యం చూపుతున్నారని ఆరోపించారు. పోలీసులు తనకు చేసిన అన్యాయంపై శనివారం ఎస్పీ శరత్ చంద్ర పవార్‌ను కలిసి ఫిర్యాదు చేస్తాననిచెప్పారు. గత 14 సంవత్సరాలుగా బిక్షపతి రాజకీయ బలంతో తనకు తీరని అన్యాయం చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. తాను చేసిన ఆరోపణలపై తన భర్త బిక్షపతి మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించాలని డిమాండ్ చేశారు. తనకు న్యాయం జరగని పక్షంలో త్వరలో డీఈఓ ఆఫీస్ ఎదుట అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన దీక్షను చేపడుతానని ఆమె హెచ్చరించారు. మాధవికి అండగా పలు మహిళా సంఘాలు నిలిచాయి.

26 న రైతు కార్మిక సంఘాల దేశవ్యాప్త నిరసన

నవతెలంగాణ- నకిరేకల్

ఈనెల 26న రైతు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సంయుక్త కిసాన్ మోర్చా జాతీయ కమిటీ పిలుపుమేరకు దేశవ్యాప్త నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు అఖిలభారత రైతుకూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు జ్వాల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి అంబటి చిరంజీవి తెలిపారు. శుక్రవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాడు రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని చేసిన ఉద్యమానికి తలగ్గిన ప్రధాని నరేంద్ర మోడీ రైతులకు క్షమాపణ చెప్పి రైతు వ్యతిరేక చట్టాలను వెనక్కి తీసుకున్నారన్నారు. కానీ వాటిని మళ్లీ తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నందున దేశవ్యాప్త ఉద్యమం మొదలైందన్నారు. నాటి స్ఫూర్తితోనే దేశవ్యాప్తంగా ఈనెల 26న జిల్లా కేంద్రాల్లో జరిగే నిరసన ప్రదర్శనను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐకె ఎంఎస్ నాయకులు బొమ్మ గాని బిక్షపతి, రామ్ రెడ్డి, వెంకటేష్, విక్రమ్, రాజు, ప్రభాకర్ పాల్గొన్నారు.



రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు మోడల్ విద్యార్థులు ఎంపిక

నవతెలంగాణ- డిండి

మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల - కళాశాల ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు కె.రాఘవి, ఎస్ .శ్రేష్ఠ, బి.అభినయశ్రీ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 1న హాలియా లో నిర్వహించిన కబడ్డీ పోటీల్లో గెలుపొంది రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనారని కళాశాల ప్రిన్సిపాల్ నారాయణ రెడ తెలిపారు. నెల 23,24,25 తేదిలలో రంగారెడ్డి జిల్లా తుర్కయంజాల్ నిర్వహించే పోటీలలో వీరు పాల్గొంటారని తెలిపారు. శుక్రవారం ఈ సందర్భంగా కళాశాలలోని తోటి విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం వారిని సన్మానించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు నారాయణ రెడ్డి, శ్యాం సుందర్, బిక్షయ్య, సుశీల, రమాదేవి వ్యాయామ ఉపాధ్యాయుడు, ఏ.రవి, సోమయ్య, కృష్ణ,బాలు, రవి, శ్రీను, జ్యోతి, శ్రీలత, రుమ్నా తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

నవతెలంగాణ-నూతనకల్

సీపీఐ(ఎం) జిల్లా మూడవ మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మండల పరిధిలోని చిల్పకుంట్లలో మహాసభలకు సంబంధించిన కరపత్రం విడుదల చేసి మాట్లాడారు. 12 సంవత్సరాల క్రితం సూర్యాపేట పట్టణం సీపీఐ(ఎం) జిల్లా మహాసభలకు ఆతిథ్యం ఇచ్చిందని పేర్కొన్నారు. ఈనెల 29, 30, డిసెంబర్ 1న జిల్లా మహాసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ బహిరంగ సభకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు సామ వెంకట్ రెడ్డి, తొట్ల లింగయ్య, కూసు సైదులు, తొట్ల అచ్చయ్య ఉప్పుల కిరణ్, ఎర్ర ఉప్పల్ రెడ్డి ,ఇరుగు శ్రీను సామ శ్యాము, కూసు ప్రవీణ్ ,దాసరి లింగయ్య పాల్గొన్నారు.

కుల గణనను త్వరగా పూర్తి చేయాలి

- జాయింట్ కలెక్టర్ రాంబాబు

నవతెలంగాణ-చిలుకూరు

వీలైనంత త్వరగా కులగణనను పూర్తి చేయాలని సూర్యాపేట జిల్లా జాయింట్ కలెక్టర్ రాంబాబు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఐకెపి కేంద్రాలను పరిశీలన చేసి అనంతరం కులగణన గురించి ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశానుసారం కులగననను నవంబర్ 30లోపు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఐకెపి కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని ప్రభుత్వ నియమ నిబంధనలు ప్రకారం అధికారులు కొనుగోలు చేసి బోనస్ రూ.500తో కలిపి రైతులకు ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ ధ్రువ కుమార్ మండల ఏవో శ్రీధర్ ఆర్ఐ మంత్రి ప్రగడ సీతయ్య, అసిస్టెంట్ ఏవో చంద్రశేఖర్, రైతులు వేనేపల్లి వెంకటేశ్వరరావు, గుజ్జుల శ్రీనివాసరెడ్డి, ఐకెపి వివోలు స్వరూప, కోటేశ్వరి పాల్గొన్నారు.

ఎన్టీఆర్ విగ్రహాన్ని ధ్వసం చేసిన దుండగులను శిక్షించాలి

నవతెలంగాణ-చిలుకూరు

ఎన్టీఆర్ విగ్రహాన్ని ధ్వసం చేసిన దుండగులను శిక్షించాలని చిలుకూరు మండలం మాజీ వైస్ ఎంపీపీ జనపనేని జానకి కృష్ణారావు అన్నారు. శుక్రవారం మండలంలోని రామాపురం గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ధ్వసం చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు జాతి యొక్క కీర్తిని ఔనిత్యాన్ని గొప్పతనాన్ని దేశం నలుమూలల వ్యాప్తి చేసి తెలుగు వారికి ఒక గుర్తింపు తెచ్చిన విశ్వవిఖ్యాత నట సార్వభౌమ డాక్టర్ నందమూరి తారక రామారావు విగ్రహాన్ని ధ్వసం చేయడం చాలా హేయమైన చర్య ప్రజాస్వామ్యంలో ఇలాంటి సంఘవిద్రోహ శక్తులను ఖండిస్తూ ఆ మహనీయుడు విగ్రహాన్ని ధ్వసం చేసిన దుండగులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని కోరారు.

అక్రమంగా తరలిస్తున్న 15 పశువులు పట్టివేత

నవతెలంగాణ-కోదాడరూరల్

అక్రమంగా అనుమతులు లేకుండా తరలిస్తున్న 15 పశువులను పట్టుకున్న ఘటన మండల పరిధిలోని రామపురం క్రాస్ రోడ్‌లో గురువారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ అనకాపల్లి జిల్లా పాకరాయపేట గ్రామం నుండి టాటా దోస్త్ వాహనంలో 9 ఆవు దూడలు ఆరు ఆడ దూడలను కల్పి వాహనంలో అక్రమంగా హైదరాబాద్ కబేలాకు తరలిస్తుండగా సాధారణ వాహనాలు చెకింగ్‌లో భాగంగా చెకింగ్ చేస్తున్న క్రమంలో ఎటువంటి బిల్లులు లేకుండా అక్రమంగా రవాణా చేస్తున్న పశువులను గుర్తించి వాటిని కట్టంగూరు గోశాలకు తరలించినట్లు తెలిపారు. ఇద్దరు వ్యక్తులు పై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి తెలిపారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

నవతెలంగాణ-చివ్వెంల

ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎంపీడీఓ చక్రాల సంతోష్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని మినీ గురుకులాన్ని ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థులతో ముచ్చటించి అక్కడి వసతులు, భోజన సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనాన్ని రుచి చూశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ఆడెపు దయాకర్, పంచాయతీ కార్యదర్శి విక్రమ్, ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

మాలల సింహ గర్జన విజయవంతం చేయాలి

నవతెలంగాణ-నూతనకల్

డిసెంబర్ 1న హైదరాబాదులోని పెరడ్ గ్రౌండ్ లో జరిగే మాలల సింహ గర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలని మాల మహానాడు కమిటీ జిల్లా కో కన్వీనర్ గంట యాకూబ్, పిలుపునిచ్చారు. శుక్రవారం మండల పరిధిలోని అలుకునూరులో సభ కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం మాల మహానాడు గ్రామ కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు.గౌరవ సలహాదారులు, పట్టేటి కుశలయ్య,వెలిశాల రవి అధ్యక్షులు , గోరెంట్ల శీను,ఉపాధ్యక్షులు, పట్టేటి కొండల్, కార్యదర్శి, నామ వెంకటరత్నం, కోశాధికారి పట్టేటి మహేందర్,ప్రధాన కార్యదర్శి గోరెంట్ల వెంకన్న కార్యవర్గ సభ్యులు, పట్టేది లక్ష్మయ్య పట్టేటి యాదగిరి, గోరెంట్ల బాబు, చింతపల్లి, వెంకట రాములు, గోరెంట్ల నాగయ్య, బోయిల్ల వెంకటయ్య, పట్టేటి నాగమణి,బోయిళ్ళ సుగుణమ్మ, పట్టేటి లక్ష్మి కాంతి, భద్రమ్మలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన బంగారాన్ని అందించాలి

- జ్యుయలరీ షాప్‌ను ప్రారంభించిన ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్షులు అంజన్ గౌడ్

నవతెలంగాణ-కోదాడటౌన్

సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలో రంగా థియేటర్ ఎదురుగా నూతనంగా ఆధ్యా జ్యుయలరీ షాప్‌ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా, ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్ మరియు ఆడిటర్ రఘునందనరావుతో కలిసి షాపును రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు వారు మాట్లాడుతూ ప్రజలకు నమ్మకమైన నాణ్యమైన బంగారాన్ని అందించాలని కోరారు. ఈ సందర్భంగా జ్యుయలరీ షాప్ నిర్వాహకులు కాసాని శ్రీనివాస్‌గౌడ్ కోదాడ పట్టణంలో ఆధ్యా జ్యుయలరీ షాపును నూతనంగా ప్రారంభిస్తున్నామని సంతోషం వ్యక్తం చేశారు. ఆర్డర్లపై బంగారు , వెండి ఆభరణాలను ప్రజలకు అందుబాటులో ఉంచుతున్నామని ఈ అవకాశాన్ని కోదాడ, పరిసర ప్రాంత ప్రజలందరూ వినియోగించుకోవాలని సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాండురంగారావు న్యాయవాది ఉయ్యాల నరసయ్య సంపేట ఉపేందర్ రామకృష్ణ పాల్గొన్నారు.

'బీఆర్ఎస్ నాయకులు నోరు అదుపులో పెట్టుకోవాలి'

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

బీఆర్ఎస్ పార్టీ నాయకులు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని భువనగిరి కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి హెచ్చరించారు. శుక్రవారం భువనగిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. భువనగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేస్తున్న అభివృద్ధిని తట్టుకోలేక, లేనిపోని అబద్ధాల మాటలు మాట్లాడుతున్నారన్నారు. గత పదేండ్ల కాలంలో బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి ఏమి లేదని విమర్శించారు. గత అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రజల నుండి ఓట్లను దండుకోవడానికి బీఆర్ఎస్ అభివృద్ధి పనులు అంటూ కొబ్బరికాయలు కొట్టి చేతులు దులుపుకున్నారే తప్ప అభివృద్ధి చేసింది ఏమీ లేదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ వర్కింగ్ మండల ప్రెసిడెంట్ పాశం శివానంద్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఫకీర్ కొండల్ రెడ్డి, నానం కృష్ణ గౌడ్, కనుకుంట్ల బాబురావు, నరాల వెంకటేష్ యాదవ్, అశోక్ పాల్గొన్నారు.

డీఎస్పీ మట్టయ్యకు ఆహ్వానం

నవతెలంగాణ-కోదాడటౌన్

కోదాడ పట్టణంలోని వాయిల సింగారం రోడ్డులో గల మామిడి తోటలో రేపు నిర్వహించనున్న పురగిరి క్షత్రియ పెరిక సంఘం కార్తీకమాస వనభోజనాల మహోత్సవానికి హాజరు కావాలంటూ కోదాడ పట్టణ పెరిక సంఘం ఆధ్వర్యంలో కోదాడ ఇన్చార్జి డిఎస్పి మట్టయ్యను వారి కార్యాలయంలో సంఘ పెద్దలు అంతా కలిసి ఆహ్వాన పత్రిక అందజేసి ప్రత్యేకంగా ఆహ్వానించారు. వీరితోపాటు కోదాడ పట్టణ సీఐ రాము, హుజూర్నగర్ సిఐ చరమంద రాజులను వనమహోత్సవానికి రావాలని కోరారు. ఉదయం 9 గంటల నుండి పూజా, సంస్కృతిక కార్యక్రమాలతో పాటు పరిచయ వేదిక మధ్యాహ్నం వనభోజనాలు ఉంటాయని నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ఆర్ రాజేష్, రామినేని శ్రీను, బొలిశెట్టి కృష్ణయ్య, కోట మధు, బుడిగం రాజేష్,పాయలి కోటేశ్వరరావు, శ్రీరామ్ రవికుమార్, గన్న అశోక్, అంకతి అశోక్ పాల్గొన్నారు.

సన్నిధానంలో అన్నదానం

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణ పరిధిలోని హుజుర్‌నగర్ రోడ్డులో గాలి రమేష్ నాయుడు బ్రదర్స్ స్థలం సన్నిధానంలో అన్నదాన కార్యక్రమం నిర్వాహకులు గాలి శ్రీనివాస్ నాయుడు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ సన్నిధానంలో600 మంది అయ్యప్ప, శివ, సర్వ దీక్ష స్వాములకు అన్నదానం చెయ్యడం జరిగింది అన్నారు. అన్నదాతలుగా ఈఎంఆర్ రియల్ఎస్టేట్ గ్రూప్ వారు షఫీ, చలిగంటి రామారావు, వ్నేటపల్లి శ్రీనివాసరావు, ఇరిగేలా మురళీధర్ రెడ్డి, జీవన్ రెడ్డి, నిజాం లు స్వాములకు అన్నదాతలుగా వ్యవరించారు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు గడ్డం వెంకటసూర్యరెడ్డి పాల్గొన్నారు.

హుండీ లెక్కింపు

నవతెలంగాణ-మఠంపల్లి

శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం మట్టపల్లి మహా క్షేత్రంలో శుక్రవారం హుండీ లెక్కింపు ఈ ఏడాది ఆగస్టు 21నుండి నవంబర్ 22 వరకు ఐదు నెలలకు గాను ప్రధాన హుండిల ఆదాయం రూ.13,93,336 వచ్చింది. ఈ లెక్కింపు బి.ఏడుకొండలు మిర్యాలగూడ డివిజనల్ ఇన్స్పెక్టర్,దేవస్థాన అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లి రావు,విజయకుమార్, కార్య నిర్వహణ అధికారి సిరికొండ నవీన్ సమక్షంలో జరిగినది.

కర్మ లఘుచిత్రం టీజర్ విడుదల

నవతెలంగాణ-కోదాడటౌన్

కోదాడ ప్రాంతానికి చెందిన కళాకారులు సందేశాత్మకమైన లఘు చిత్రం నిర్మించడం అభినందనీయమని టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని వారి నివాసంలో శ్రీ వెంకటేశ్వర మూవీ మేకర్స్ బ్యానర్ పై మచ్చ లిఖిత సమర్పణలో నిర్మాత మచ్చ ఉపేందర్ సారధ్యంలో తెరకెక్కిస్తున్న కర్మ లఘు చిత్రం టీజర్ ను చిత్ర బృందం సభ్యులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి దర్శకుడు తిరుప్ ఏర్పుల సమాజాన్ని మేలుకొలిపే ప్రేక్షకులు మెచ్చే అన్ని అంశాలతో చిత్రాలను తెరకెక్కించడం పట్ల వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా చిత్ర బృందం సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రతినిధి దొంగరి వెంకటేశ్వర్లు,తెరా సాంస్కృతిక వ్యవస్థాపక మండలి అధ్యక్షులు వేముల వెంకటేశ్వర్లు,దర్శకుడు తిరుప్ ఏర్పుల, సినిమా నిర్మాత మచ్చ ఉపేందర్, కందుల కోటేశ్వరరావు, గంధం యాదగిరి, షాబుద్దీన్, బుడిగం నరేష్,వేలాద్రి, ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

కాశీ విశ్వేశ్వరాలయంలో కార్తీకమాస పూజలు

నవతెలంగాణ-ఆలేరు టౌన్

ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలో కాశీ విశ్వేశ్వర స్వామి శివాలయంలో శుక్రవారం కార్తీక మాసం పురస్కరించుకొని , టి పి సి సి రాష్ట్ర కార్యదర్శి జనగామ ఉపేందర్ రెడ్డి కుటుంబ సమేతంగా సత్యనారాయణ స్వామి వ్రత ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు కృష్ణ సత్యనారాయణ స్వామి పూజ వ్రతం కథను చదివి భక్తులకు వినిపించారు. ఈ కార్యక్రమంలో భక్తులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

దివీస్ ఆధ్వర్యంలో హెల్త్ చెకప్‌లు

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ మండలం స్వాములవారి లింగోటం గ్రామంలో జిల్లా మండల పరిషత్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు శుక్రవారం హెల్త్ చెకప్ లు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎన్.పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ దివిస్ యజమాన్యం ప్రతి సంవత్సరం తమ పాఠశాల విద్యార్థులకు హెల్త్ చెకప్ లు నిర్వహించి మందులు అందజేస్తున్నారని కొనియాడారు.పిల్లలు మంచిగా చదివి ఆరోగ్యంగా దృఢంగా ఎదగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కే. ఉమా డాక్టర్ జయంత్ కుమార్ దివిస్ అధికారులు సాయి కృష్ణ,వంశీకృష్ణ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'గుర్రం యాదగిరి రెడ్డి జీవితం స్ఫూర్తిదాయకం'

నవతెలంగాణ-రామన్నపేట

స్వాతంత్ర సమరయోధులు, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు గుర్రం యాదగిరిరెడ్డి జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని సీపీఐ మండల కార్యదర్శి ఊట్కూరి నరసింహ అన్నారు. రామన్నపేట మాజీ ఎమ్మెల్యే గుర్రం యాదగిరి రెడ్డి 5వ వర్ధంతిని సిపిఐ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నరసింహ మాట్లాడుతూ రామన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యేగా మూడు పర్యాయాలు గెలిచి రైతుల, వ్యవసాయ కూలీలు, సామాన్య ప్రజలకు అనేక సేవలు అందించారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి శివరాత్రి సమ్మయ్య, సీనియర్ నాయకులు బాలగోని మల్లయ్య, కడమంచి జగన్నాథం, ఊట్కూరి భగవంతు, వీరమల్ల ముత్తయ్య, గంగాపురం వెంకటయ్య, కళ్లం రామ్ చందర్, పర్వా సుదర్శన్, రచ్చ యాదగిరి, ఊట్కూరి కృష్ణ, పల్లె మల్లేష్, ఏనుతల రమేష్, సిద్దం మల్లేశం పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు నరేష్ ఎంపిక

నవతెలంగాణ-బొమ్మలరామరం

సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిర్వహించిన బాలుర ఖోఖో పోటీల్లో మర్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి ఎల్.నరేష్ ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఈనెల 23, 24, 25న భారత్ స్కౌట్ అండ్ గైడ్ హై స్కూల్ దోమలగూడ హైదరాబాద్‌లో నిర్వహించే 68వ రాష్ట్ర స్థాయి అండర్ 14 బాలుర ఖోఖో పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శుక్రవారం పి. నిర్మల జ్యోతి తెలిపారు.పాఠశాల ఉపాధ్యాయ బృందం శ్రీకాంత్, స్వరూప రాణి, సిద్దులు, రాజు, ముఖిద్, రవీశ్వర్, సుజాత, శ్రీధర్, నాగజ్యోతి, శ్రీదేవి, గోపాల్, సుష్మ భవాని విద్యార్థుల తల్లిదండ్రులు అభిందించారు.

ఆలేరు మార్కెట్లో సన్నగిల్లిన ధాన్యం కొనుగోలు

నవతెలంగాణ-ఆలేరు టౌన్

ఆలేరు వ్యవసాయ మార్కెట్లో ధాన్యం కొనుగోలు సన్నగిల్లింది. ధాన్యం కొనుగోలు లేటుగా ప్రారంభం కావడంతో, అధికంగా రైతులు బయటి మార్కెట్లో దళారీలకు అమ్ముకోవాల్సి వచ్చింది. అక్టోబర్ 28వ తేదీన దొడ్డోడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభమైంది. నవంబర్ నెలలో తేదీ 115 మంది రైతుల వద్ద 14325 బస్తాల కొనుగోలు జరిపారు.అదేవిధంగా సన్నధాన్యం 14 మంది రైతుల వద్ద నుండి ఒకవేళ 1352 బస్తాలు కొనుగోలు చేశారు. ధాన్యం కొనుగోలు చేయగానే రికార్డుల ప్రకారం 80 శాతం వరకు రైతులకు డబ్బులు కతాళలో పడ్డాయి. మరో 20 శాతం మంది రైతులకు డబ్బులు వారి ఖాతాలో పడలేదు. వ్యవసాయ మార్కెట్లో శుక్రవారం అమ్మకం దారులు లేకపోవడంతో మార్కెట్ నిర్మానుస్యంగా మారింది. వెనుకంజలో నాట్లు వేసినా రైతులు మరో 10 నుండి 20శాతం మేరకే వారి ధాన్యం వచ్చే అవకాశం ఉందని మార్కెట్ విశ్లేషకులు చెబుతున్నారు.

నేడు ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

నవతెలంగాణ-నకిరేకల్

మాదిగల ఆత్మీయ సమ్మేళనం ఈనెల 23న మధ్యాహ్నం 3 గంటలకు నల్లగొండలోని ఎన్జీ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు యాతాకుల అంజయ్య తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పోరాట ఫలితంగా ఏబిసిడి వర్గీకరణ జరిగిందన్నారు. వర్గీకరణను అమలు చేసే విధంగా ఎమ్మెల్యేలు, మంత్రులు, ప్రజా ప్రతినిధుల ద్వారా ప్రభుత్వానికి తెలియజేయాలని కోరారు.

మాజీ ఎమ్మెల్యే గుర్రం యాదగిరిరెడ్డి వర్ధంతి

నవతెలంగాణ-ఆలేరు టౌన్

మండల కేంద్రంలో శుక్రవారం సీపీఐ కార్యాలయంలో, సీనియర్ నాయకులు, మాజీ శాసనసభ్యులు గుర్రం యాదగిరిరెడ్డి ఐదవ వర్ధంతి పార్టీ సభ్యులు చిత్రపటానికి పూలమాలలు వేసి నిర్వహించారు. భూమి కోసం భుక్తి కోసం విముక్తి కోసం జరిగిన తెలంగాణ రైతంగ సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించి ప్రజల పక్షాన గుర్రం యాదగిరి రెడ్డి నిలిచాడని, రామన్నపేట నియోజకవర్గం మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి అభివృద్ధి సంక్షేమ పథకాలు అందేలా చూసాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ సభ్యులు చెక్క వెంకటేష్, మాటూరు జానమ్మ, సరళ ,సర్వారి, నీలమ్మ, నరసింహులు, నాగయ్య, అభి, సామి ,ఉమా తదితరులు పాల్గొన్నారు.

జాగో బంజారా.. చలో సంగారెడ్డి

నవతెలంగాణ-భువనగిరి

నవంబర్ 24,25 తేదిలలో జాతీయ స్థాయిలో నిర్వహించే గోర్ మలవో సేవాలాల్ మహారాజ్ మహా బోగ్ ను విజయవంతం చేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు భూక్య సంతోష్ నాయక్ తెలిపారు. శుక్రవారం భువనగిరి లో విలేకరులతో వారు మాట్లాడారు. ఈనెల సంగారెడ్డి జిల్లాలోని 10 లక్షల మందితో గుడి తండా దగ్గర పసల్వాడి గ్రామంలో సేవాలాల్ మహారాజ్ మహా బోగ్, సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అంతరించి పోతున్న బంజారా సమాజ్ లోని సంప్రదాయాలు, కట్టుబాట్లు,పెళ్లిళ్ల సంప్రదాయం , గోర్ సమాజంలో గుర్తు చేసుకోవచ్చన్నారు. గోర్ మాళవో కి దేశంలోని నలుమూలల నుంచి బంజారా ప్రజలు హాజరవుతున్నారని తెలిపారు. బంజారా సమాజం పెద్దా ఎత్తున్న పాల్గొని విజయవంతం చెయ్యాలని పిలుపుని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రవి నాయక్, జిల్లా నాయకులు శేఖర్ నాయక్,ప్రవీణ్ నాయక్, రమేష్ పాల్గొన్నారు.

ఆలేరు ప్రభుత్వ ఆస్పత్రిలో నర్సుల కొరత

నవతెలంగాణ-ఆలేరు టౌన్

ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రిలో నర్సుల కొరత తీవ్రతరమైంది. ఆస్పత్రిలో కనీసం 18 మంది నర్సింగ్ చేసిన వారు విధులు నిర్వహించాల్సి ఉండగా, మూడు షిఫ్టులలో కేవలం 9 మంది పనిలో ఉన్నారు. వస్తున్న పేషెంట్స్ సంఖ్య రోజురోజుకు గాననీయంగా పెరుగుతున్నప్పటికీ, ఉన్న నర్సులను జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులకు ప్రమోషన్ పై వెళ్లడంతో, ఉన్న నర్సింగ్ చేసిన నర్సులకు తిప్పలు తప్పడం లేదు. విధులకు హాజరు కావాలంటేనే వారు జంకుతున్నారు. పేరుకు 30 పడకల ఆసుపత్రి అయినప్పటికీ, 15 పడకలకే నర్సులను, ఇతర సిబ్బందిని కేటాయించడంతో, అటు రోగులకు, ఇటు నర్సులకు సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. వెంటనే పూర్తిస్థాయిలో నర్సింగ్ ఇతర సిబ్బందిని ఆలయ ప్రభుత్వ ఆసుపత్రి కేటాయించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. వైద్యశాఖ ఉన్నత అధికారులు సమస్యను వెంటనే పరిష్కరించాల్సి ఉంది.

టీడీపీ జెండా ఆవిష్కరణ

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

మండల కేంద్రంలో శుక్రవారం టీడీపీ జెండాను పార్టీ మండల అధ్యక్షులు అవ్వారి సుబ్బారావు ఎగరవేశారు. ఈ సందర్భంగా పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమం చేపట్టారు.ఇతర పార్టీలకు చెందిన కుందారపు యాదయ్య,ఉప్పల కృష్ణ పార్టీలో వీరికి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమానికి భువనగిరి పార్లమెంటు కమిటీ సభ్యులు బడుగు లక్ష్మయ్య, శ్రీపతి రామ్ రెడ్డి, రాష్ట్ర నాయకులు కొలను వేణుగోపాల్ రెడ్డి, దుబ్బాక స్వామి,బడ్డుపల్లి అంజయ్య,డాక్టర్ వెంకటేశం,నేల జంగయ్య, నరి నరసింహ, బల్లపల్లి భగవంతు,రాములు,మంగ నరసింహ,వావిళ్ళ సత్తయ్య, విడం రవీంద్ర, హనుమంత తదితరులు పాల్గొన్నారు.

మాజీ శాసనసభ్యులు యాదగిరిరెడ్డి 4వ వర్ధంతి

నవతెలంగాణ-భువనగిరి

రామన్నపేట మాజీ శాసనసభ్యులు స్వాతంత్ర సమరయోధులు గుర్రం యాదగిరి రెడ్డి 4వ వర్ధంతి జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం సుద్దాల గ్రామానికి చెందిన గుర్రం యాదగిరిరెడ్డి రామన్నపేట శాసనసభ్యులుగా 15 ఏళ్ల పాటు ప్రజల కోసం పనిచేశారని తెలిపారు. ప్రజల మధ్య ఉంటూ వారి కష్టసుఖాలను గమనిస్తూ ఆదర్శ జీవితం గడిపారని అన్నారు. వారి ఆశయసాధనకు కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు కంకణబద్ధులై ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ వర్ధంతి కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షులు సోమన సబిత సిపిఐ భువనగిరి పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్ మండల కార్యవర్గ సభ్యులు ఉడత రాఘవులు, పట్టణ కౌన్సిల్ సభ్యులు చొప్పరి సత్తయ్య, విద్యార్థి నాయకులు సుమన్, సిపిఐ నాయకులు నాగపురి యాదగిరి, ఎండి బాబా, ఎదునూరు శంకర్, కోల నరసింహ, కోల మంజుల, సాగర్, మత్స్యగిరి, శివ, సాయి పాల్గొన్నారు.

రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సామూహిక జన్మదిన వేడుకలు

నవతెలంగాణ -నకిరేకల్

ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల ఆధ్వర్యంలో శుక్రవారం నవంబర్ మాసంలో జన్మించిన సర్వీస్ పెన్షనర్స్, ఫ్యామిలి పెన్షనర్ల కు సామూహిక జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం అనంతరం వారిని శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆ సంఘం అధ్యక్షులు వంటల రామలింగం మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవన నిర్మాణానికి ముసుకు కృష్ణారెడ్డి 50 వేలు, మిట్ట లక్ష్మారెడ్డి 100 బస్తాల సిమెంటు ప్రకటించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కమిటీ అధ్యక్షులు కందాల పాపిరెడ్డి, కార్యదర్శి కందుల సోమయ్య, కే. భిక్షం రెడ్డి, జిల్లా కార్యదర్శి బి. లింగయ్య, గౌరవ సభ్యులు పోతుల రామచంద్రయ్య, యాదవ రెడ్డి, కే. ప్రభాకర్, రంగయ్య, చిక్కు రవీందర్, పోతుల వెంకటనారాయణ, వీరమల్ల రవీందర్, లచ్చయ్య, కె.వి. రావు, జంగయ్య, ప్రచార కార్యదర్శి శివకోటి ఆంజనేయులు గుప్త పాల్గొన్నారు.

'ప్రభుత్వ పాఠశాలపై మరింత భరోసా'

నవతెలంగాణ-రాజపేట

మండలంలోని కుర్రారం జెడ్పీ ఉన్నత పాఠశాలలో నూతనంగా విధుల్లో చేరిన గుజ్జ శివరాజ్ స్కూల్ అసిస్టెంట్ స్పెషల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయులు తన కుమారుడైన జి నాగజితేంద్రను తను పనిచేస్తున్న పాఠశాలలో జాయిన్ చేయించాడు. దీంతో ప్రభుత్వ పాఠశాలపై గ్రామంలో మరింత భరోసా పెరిగిందని ప్రధానోపాధ్యాయులు జి కోటిరెడ్డి అన్నారు. శివరాజు జాయిన్ అయిన మొదటి రోజే గ్రామంలోని ప్రత్యేక అవసరాలు గల పిల్లల తల్లిదండ్రుల వద్దకు వెళ్లి వాళ్లతో మమేకమైన విధానం ఎంతో నచ్చినదన్నారు. ఈ విషయం తెలిసిన ఎంఈఓ శ్రీ చందా రమేష్ కూడా అభినందించినట్టు తెలిపారు.

సీపీఐ(ఎం) ఆఫీస్‌కు రూ. లక్ష విరాళం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

నార్కట్‌పల్లిలో నిర్మిస్తున్న అమరజీవి నర్రా రాఘవరెడ్డి స్మారక భవనానికి పట్టణానికి చెందిన వ్యాపారవేత్త అద్దంకి కృష్ణమాచారి శుక్రవారం ఒక రూ.లక్ష ఆఫీస్ నిర్మాణానికి విరాళంగా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ ఆఫీసు విద్యార్థులకు కంప్యూటర్ కోచింగ్, నిరుద్యోగులకు ఉద్యోగ కల్పనాకై, కార్మికులకు, నిరుపేదలకు, వృద్ధులకై వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి నిత్యం ఉపయోగపడే విధంగా, ప్రజా ఉద్యమాలకు నిలకడగా ఉండాలని కోరారు. అంతేకాకుండా ప్రజలకు, ప్రజా ఉద్యమాల కోసం నిర్మించబోయే ఈస్మారక భవనానికి విత్యవేతలు, వ్యాపారులు, మేధావులు, విద్యావేత్తలు,రాజకీయ నాయకులు, ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విరాళాలుప్రకటించవలసిందిగా కోరారు.



వీరికి సీపీఐ(ఎం) మండల కమిటీ తరఫున ప్రత్యేకమైన విప్లవ అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు ఎస్ఆర్ వెంకటేశ్వర్లు, చెరుకు పెద్దులు, మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి, ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు జాలయాదమ్మ దండు రవి, ఆమనగంటి ఐలయ్య, అమనుల్లా ఖాన్, నరేష్, గోపి తదితరులు పాల్గొన్నారు.

గొర్ల కాపర్ల సంఘం వీరవెల్లి అధ్యక్షులుగా మహేష్

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

మండలంలోని వీరవెల్లి గ్రామంలో శుక్రవారం బీరప్ప గొర్ల పెంపకం దారుల సహకార సంఘం ఎన్నికలు నిర్వహించారు. సంఘం అధ్యక్షులుగా దయ్యాల మహేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా రేగు మహేష్, కార్యదర్శిగా తోటకూర అశోక్, డైరెక్టర్లుగా మోటే ఉప్పలయ్య, రేగు అండాలు, రేగు సుగుణమ్మ, జట్ట శ్రీనివాస్ లను ఎన్నికయ్యారు. కాగా ఎన్నికైన వారిని పెద్ద కురుమ రేగు బీరప్ప సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇస్తారి, అంజయ్య, వెంకటేష్, రవీందర్, ముత్తయ్య పాల్గొన్నారు.

హజరత్‌లాల్ షావలి బాబా దర్గా పంఖ ఊరేగింపు

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణంలోని సమద్, చౌరస్తా వద్ద గల దర్గా హజరత్ లాల్ షా వలి బాబా రహేమతుల్లాహ్ అలై దర్గాపంఖ ఊరేగింపు, ముతవల్లి దర్గా, సేవకులు ఎండీ ఇంతియాజ్ ఎండీ ఇస్తియాక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. దర్గాపై పూలచాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈసందర్భంగా ఇంతియాజ్ మాట్లాడుతూ ప్రతి, సంవత్సరం లాగా ఈ సంవత్సరం, కూడ ఉర్సు ఉత్సవాలను ఘనంగా నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎండీ తాహెర్ ఘోరి, ఎండీ ఎండీ సలావొద్దీన్, ఎండీ ఫయాజ్, రెయ్యాన్, మొఖ్తార్ కాఎరా నాజ్, రిదా, మరియం, ఎండీ ఆదిల్, ఎండీ రాషెద్ మౌలానా నసీమ్, షకీల్ హాజీ, బాబా, జావీద్, షోయబ్ పాల్గొన్నారు.

ఇందిరా మహిళా శక్తి సంబరాలు

నవతెలంగాణ-మాడుగులపల్లి

ఇందిరా మహిళా శక్తి సంబరాలలో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని గోపాలపురం గ్రామంలో వీఓ ల సమావేశానికి ఏపీఎం బాషపాక చంద్రశేఖర్ హాజరై మాట్లాడారు. సంఘంలో లేని వారిని సంఘాలలో చేర్పించి ఇందిర మహిళా శక్తి రుణ బీమా పథకం, ప్రమాద భీమా పథకం, అమ్మ ఆదర్శ పాటశాల కమిటీలు యూనిఫాంల తయారీ, డ్వాక్రా బజార్ ఏర్పాటు, బ్యాంకు లింకేజి, వడ్డీలేని రుణాలు ఎంటర్ ప్రైజెస్ ఏర్పాటు అదేవిధంగా పాడిగేదెలు స్త్రీ నిధిలో లోన్ మహిళలకు ఉపాధిహామీ చట్టం ద్వారా షెడ్లు అజోల వర్మికంపోస్టు ఇలా పలు రకాల మహిళ అభివృద్ధి పథకాల గురించి వివరించారు. అదేవిధంగా సంఘాలలో లేని 18 ఏండ్ల నుండి 60 ఏండ్లలోపు మహిళల గృహాలను సందర్శించి సంఘంలో చేరడం వల్ల కలిగే ఉపయోగాలను వివరించి బొట్టుపెట్టి సంఘాలలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సి సి స్వాగత్ రావు, వివో ఏ పార్వతమ్మవి ఓ అధ్యక్షురాలు సైదమ్మ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ బహిరంగ సభకు భారీగా తరలి రావాలి

నవతెలంగాణ-డిండి

డిసెంబర్ 30న నల్లగొండలో జరిగే భారత కమ్యూనిస్టు పార్టీ బహిరంగ సభకు కార్యకర్తలు భారీగా తరలిరావాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి వెంకటరమణ పిలుపునిచ్చారు. మండలంలోని గోనకొల్ గ్రామంలో గురువారం రాత్రి మండారి వెంకటయ్య అధ్యక్షతన జరిగిన ఆ పార్టీ గ్రామశాఖ సమావేశం నిర్వహించారు.ఆ పార్టీ మండల సహాయ కార్యదర్శి బొల్లె శైలేష్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లగొండలో నిర్వహించే బహిరంగ సభకు ప్రతి ఒక్కరూ హాజరై విజవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం అధ్యక్షులు యం.డి. మైనోద్దీన్, సిపిఐ మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి, సహాయ కార్యదర్శి బొల్లె శైలేష్, మాజీ సర్పంచ్ బొల్లె మంజుల, కళ్యాణ్, ప్రవీణ్, వినయ్, శ్రీకాంత్, సుందరమ్మ, శేఖర్, రాజు, మనోజ్, దేవయ్య, లింగయ్య, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలుపరచాలి

నవతెలంగాణ-చిట్యాల

ఎస్సీ ఏబిసిడి వర్గీకరణను వెంటనే అమలు చేయాలని నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్ అన్నారు. పట్టణ కేంద్రంలోని ముప్ప మల్లారెడ్డి ఫంక్షన్ హాల్ లో శుక్రవారం జరిగిన మాదిగల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు అమలుకు రాజకీయ పార్టీల నాయకులు అందరూ సహకరించాలన్నారు. అన్ని రంగాలలో వెనకబడి పోయిన మాదిగ కులస్తులకు ఉద్దేశపూర్వకంగా ఎస్సీ వర్గీకరణ అమలును అడ్డుకునేందుకు కొందరు చేస్తున్న ప్రయత్నాలను మాదిగలంతా కలిసి ఎకమై తిప్పికోట్టాలన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ బోడ స్వామి మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అమలు లక్ష్యంగా నల్లగొండలో జరుగుతున్న మాదిగల ఆత్మీయ సమ్మేళానికి జిల్లా వ్యాప్తంగా మాదిగలంతా తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆ సంఘం నాయకులు దుబ్బ కుమారస్వామి, వర్కాల గాలీబ్, దేశపాక రాజేష్, జిట్ట చంద్రకాంత్, గంగారపు గణేష్, జిట్ట చిన్నస్వామి. పోలిమెర ధశరథ, జన్నపాల శ్రీను, మేడి శ్రీను, బుస్సు మధుసూధన్ పాల్గొన్నారు.

చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయండి

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

శుక్రవారం మండల కేంద్రంలో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో హలోమాల చలో హైదరాబాద్ సింహగర్జన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి మునుగోడు నియోజకవర్గ సమన్వయకర్త మహేశ్వరం కృష్ణయ్య మాట్లాడారు.డిసెంబర్ 1న హైదరాబాద్ పెరేడ్ గ్రౌండ్స్ లో జరిగే మాలల సింహగర్జనకు లక్షలాదిగా తరలిరావాలని కోరారు. ఎస్సీ వర్గీకరణ కు వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు.మాలలమైన మేం నాటి నుండి నేటి వరకు మాదిగ సోదరులతో సోదర భావంతో, స్నేహపూర్వకంగా ఉంటున్నామన్నారు.అలుసుగా తీసుకునీ అగౌర పరుస్తున్నారన్నారు.ఎస్సీ జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ శాతాన్ని పెంచాలని డిమాండ్ చేశారు.ఎస్సీ వర్గీకరణను వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం,రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మాలలకు తీవ్ర అన్యాయం చేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు బల్లెం రామస్వామి, గుండమల్ల మల్లేష్ ,మహేశ్వరం స్వామి, గుండమల్ల బాలకృష్ణ, గుండమల్ల రమేష్, మంధుగుల శ్రీనివాస్, ఈసం శ్రీనివాస్, కట్ట నర్సింగ్ రావు, గుండమల్ల బలరాం సరిపెల్లి సత్యనారాయణ, గుండమల్ల లింగస్వామి, కట్ట బౌరేష్, ఏం గాలయ్య, చల్ల శ్రీనివాస్ జి.కిరణ్, ఎస్.శ్రీకాంత్, ఎం.కిరణ్, జి.హరీష్, జి.నాగరాజు, సత్యం పాల్గొన్నారు.

మంత్రివర్గ విస్తరణలో బీసీలకు సముచిత స్థానం కల్పించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

త్వరలో జరగనున్న మంత్రివర్గ విస్తరణ లో బీసీలకు సమచిత స్థానం కల్పించాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ డిమాండ్ చేశారు.శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.ఉమ్మడి నల్గొండ జిల్లాలో బీసీలకు అవకాశం కల్పించాలన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం నుండి నేటి వరకు బీసీల ను ఓటు బ్యాంకు గానే వాడుకుంటున్నారని ఆరోపించారు. బీసీలకు రాజకీయ అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందేయని విమర్శించారు. రాష్ట్రంలో జరిగే మంత్రివర్గ విస్తరణ బీసీలకు సముచిత స్థానంతో పాటుగా నల్గొండ జిల్లాలో బీసీలకు మంత్రి పదవి కల్పించాలని డిమాండ్ చేశారు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటువంటి నేటి వరకు నామినేటెడ్ పదవులలో బీసీలకు అన్యాయం జరుగుతుందన్నారు. చేసి మంత్రివర్గ విస్తరణలో బీసీలకు సముచిత స్థానం కల్పించకపోతే బీసీలందరూ పెద్ద ఎత్తున ఆందోళన లు చేస్తానికి సిద్ధమై ఉన్నామని ఆయన హెచ్చరించారు.

మానవత్వం చాటుకున్న మరియన్న విజయ

నవతెలంగాణ-అడ్డగూడూరు

గోవిందపురం గ్రామంలో యస్సీ కాలనీలో 30 కుటుంబాల ఆడపడుచులకు చీరలు పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా సెయింట్ ఆన్స్ విద్యాసంస్థల చైర్మన్ మరిఅన్న ప్రిన్సిపాల్ విజయ మాట్లాడుతూ మా సొంత గ్రామం అయినటువంటి గోవిందపురం గ్రామంలో పుట్టి అంచలంచలుగా ఎదిగి విద్యాసంస్థలను ప్రారంభించి వందలాది పేద మధ్యతరగతి విద్యార్థులకు చదువులకు భారం కాకుండా ఆర్థిక సహకారం అందించుకుంటూ పండుగల సందర్భాలలో ఆడపడుచులనే గుర్తు చేసుకుంటూ తోచిన సాయం చేసుకుంటూ ప్రజాసేవలో ముందడుగు వేసుకుంటూ వెళ‍్తున్న మేము ఇలాంటి సేవా కార్యక్రమాలు ముందు ముందు ఎన్నో చేసుకుంటూ పోతామని ఎవరికీ ఏ ఆపద వచ్చినా కూడా తోచిన సాయం చేయడానికి సిద్ధంగా ఉంటామని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో వంగూరి పేతురు,బుర్రు అనిల్ కుమార్, పడిశాల ఇంద్రమ్మ స్వప్న, సబితా, సోమనర్రా పాల్గొన్నారు.